


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 181 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 9 నవంబర్ 2025 | వెల : 4/-


- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బరిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ బలగాలు
- ముందుండి నడిపిస్తున్న ఆయా పార్టీల అగ్రనేతలు
- మంత్రివర్గం మొత్తాన్ని మోహరించిన కాంగ్రెస్
- ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్
- బీజేపీకి అంతా తానై నడిపిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్ ప్రచారాన్ని భుజాన వేసుకున్న కేటీఆర్

# పతాకస్థాయికి చేరిన ప్రచారం




**మూడు జాతీయ పార్టీలు ప్రతి ఒక్క ఓటర్‌ను కలిసేందుకు ప్రయత్నాలు**

**హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార పర్వంలో ప్రధాన రాజకీయ పక్షాలు తమ పార్టీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో మోహరించడంతో నియోజకవర్గం యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తోంది. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, మాజీ మంత్రులు వివిధ పార్టీల తరఫున ప్రచార యుద్ధాన్ని ముందుండి నడిపిస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉప ఎన్నిక ఫలితాన్ని జీవన్మరణ సమస్యగా భావిస్తున్నాయి. ప్రచార పర్వం క్లైమాక్స్‌కు చేరటంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుంది. దీంతో ప్రచార పోరు చివరి నిమిషం వరకు కొనసాగించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేసుకున్నాయి. తమ రెండేళ్ల పాలనను చూపుతూ బీఆర్ఎస్ సిట్టింగ్ సీటును కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కాంగ్రెస్ ప్రచారాన్ని భుజాన వేసుకొని క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. రెండేళ్ల పాలనలో అమలు చేసిన మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలను బలంగా ప్రచారం చేస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య దోస్తీ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఫోర్త్ సిటీ వంటి అంశాలను కాంగ్రెస్ నేతలు పదే పదే ప్రస్తావిస్తున్నారు. ప్రతి ఓటర్‌ను చేరుకునేలా 14 మంది మంత్రులు, 35 మంది ఎమ్మెల్యేలు, పలువురు ఎంపీలు గడపగడపకూ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, తుమ్మల, వాకిటి శ్రీహరి, శ్రీధర్‌బాబు, లక్ష్మణ్, కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు డివిజన్లవారీగా ప్రచారం, సమన్వయ బాధ్యతలు అప్పగించారు. సోషల్ ఇంజనీరింగ్ పేరిట యాదవులు, ఎస్సీలు, ముస్లిం, రెడ్డి, కమ్మ సామాజికవర్గం ఓటర్లపై కాంగ్రెస్ ఫోకస్ చేసినట్లు ప్రచార శైలిని బట్టి తెలుస్తోంది.

కమ్యూనిస్టు, ఎంఐఎం, తెలంగాణ జన సమితి పార్టీలు కూడా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్నాయి. కమల వికాసానికి కిషన్‌రెడ్డి వ్యూహాలు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండటంతో ఉప ఎన్నిక ప్రచారాన్ని బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి మూడో స్థానానికి పరిమితమైన లంకల దీపక్‌రెడ్డినే ఈసారి కూడా బరిలో నిలిపింది. ఏపీలో ప్రభుత్వ భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేన కూడా బీజేపీకి మద్దుతు పలుకుతున్నాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి - మిగతా3లో

# ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది



- జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు: మహేశ్ కుమార్ గౌడ్
- ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ
- మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి

**హైదరాబాద్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను - మిగతా3లో



## మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు

- బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదు
- ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ
- రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు
- జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'

# ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

- ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి
- హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్



**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని నిరాధారమైన - మిగతా3లో



## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

- రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్న మంత్రి!
- మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు
- భయాందర్‌లో నాలుగు ఎకరాల భూమిని తక్కువధరకే కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకుడి ఆరోపణ
- ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్న రెవెన్యూ మంత్రి

# కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం

- ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు
- బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి
- పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు
- ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు
- మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం : హరీశ్‌రావు
- రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నాడు
- రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడిగాడు



**హైదరాబాద్**

దొంగే దొంగ అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు.. కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు. బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి. గుర్గావ్‌లో భట్టి విక్రమార్క ఇల్లు, ఆయన అత్తగారిల్లు ఉంది. ఈ విషయం ఎందుకు బయటకు రాలేదు. బీజేపీకి కాంగ్రెస్ పార్టీకి మధ్యలో ఉన్న ఒప్పందం ఏమిటి? పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు. ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. బీజేపీతో అంటకాగింది - మిగతా3లో



## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి.
- ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం
- కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి
- ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం

# నక్సల్స్ మూమెంట్ అంతరించే దశకు వచ్చింది

**ఢిల్లీ :** వందేమాతరాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ అభివృద్ధి కోసం పని చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. ఇండియా ఎదుగుదలను చూసి పక్క దేశాలు అసూయ పడుతున్న తరుణంలో, భారతదేశ యువత మరింత మెరుగ్గా పని చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను సరి చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది మాత్రమే కాదని.. ఆయా రాజకీయ పార్టీలది కూడా అని సూచించారు. ఓటర్ల జాబితాలో కూడికలు, తీసివేతలు సహజమేనని.. వాటిని రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కే అద్వానీ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు ఈక్రమంలో ఢిల్లీలోని ఎల్కే అద్వానీ నివాసానికి వెంకయ్య నాయుడు వెళ్లి కలిశారు. ఈ నేపథ్యంలో ఎల్కే అద్వానీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో వెంకయ్య నాయుడు మాట్లాడారు. భారత రాజకీయాల్లో మహోన్నత వ్యక్తి, ఉక్కు మనిషి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఎల్కే అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి తాను ఢిల్లీ వచ్చానని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. అద్వానీకి ఉన్న దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం యువతకు ఆదర్శప్రాయ మని కీర్తించారు. దేవుడు ఆయనకు పరిపూర్ణ ఆరోగ్యాన్ని



ప్రసాదించాలని ప్రార్థించారు. ఎల్కే అద్వానీ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ దాదాపు అంతరించి పోయే దశకు వచ్చిందని.. ఇది మంచిదేనని చెప్పుకొచ్చారు. నక్సల్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ వీక్ అయిపోయిందని విమర్శించారు. నక్సల్స్‌లో ఎవరికీ వాళ్లు తమ సిద్ధాంతాలు చెబుతారని అన్నారు. కమ్యూనిస్టుల మధ్యే ఎన్నో విబేధాలు ఉన్నాయని ఆరోపించారు వెంకయ్య నాయుడు. మొదట్లో నక్సల్‌కు ప్రజల మద్దతు ఉండేదని తెలిపారు. అయితే, బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్ అని ఉద్ఘాటించారు. సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఎల్కే అద్వానీ క్రౌడ్ పుల్లర్‌గా ఉండే వారని అభివర్ణించారు. 2014లో నరేంద్రమోదీ శకం మొదలు పెట్టాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అప్పటికే గుజరాత్ మోడల్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందని తెలిపారు. గుజరాత్‌లో ఆ సమయంలో నరేంద్ర మోదీ సక్సెస్ ఫుల్ చీఫ్ మినిస్టర్‌గా ఉన్నారని నొక్కిచెప్పారు. ప్రపంచంలో మల్టీనేషనల్ కంపెనీలను భారతీ యులు కొనసాగిస్తున్నారని వివరించారు. అమెరికాలో పరిస్థితి దాదాపుగా మారిందని అన్నారు. ఆయా ఎన్నికల్లో భారతీయ సంతతి వాళ్లు గెలుస్తున్నారని తెలిపారు. ఇండియా ఇతర దేశాలతో పోలిస్తే చాలా తెలివైనదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డుపై పారవేత..
# ఎన్నికల అధికారి సస్పెండ్

**పాట్నా:** పెద్ద సంఖ్యలో పోల్ స్లిప్స్‌ను రోడ్డుపై పడేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 6న ఆ రాష్ట్రంలో తొలి విడత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. సరైరంజన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కేఎస్ఆర్ కాలేజీ సమీపంలోని రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో వీవీపీఏటీ స్లిప్పులు పడేశారు. కాగా, ఈ వీడియో క్లిప్‌ను ఆర్జేడీ షేర్ చేసింది. ఈ స్లిప్పులను ఎవరు, ఎప్పుడు, ఎవరి ఆదేశాల మేరకు పడేశారు? అని ప్రశ్నిం చింది. ప్రజాస్వామ్య దోపిడీదారులు ఈ చర్యకు పాల్పడినట్లు ఆరోపించింది. దీనిపై సమాధానం చెప్పాలని ఈసీని నిలదీసింది. అలాగే ఈవీఎంలు ఉంచే స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రతను పెంచాలని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కె ఝా కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు. మరోవైపు ఈ సంఘటనపై ఈసీ స్పందించింది. పోలింగ్‌కు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) పరీక్షించేటప్పుడు మాక్ పోలింగ్ కోసం వినియోగించిన స్లిప్స్ అని తెలిపింది. సమస్తిపూర్ జిల్లా







మేజిస్ట్రేట్ సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ జరిపినట్లు పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్వో)ను సస్పెండ్ చేసినట్లు వివరించింది. ఈ సంఘటనపై కేసు కూడా నమోదైనట్లు ఈసీ వెల్లడించింది.

# నన్నే దోచేశారు..ఇక సామాన్యుల గతేంటి? టీఎంసీ ఎంపీ ఆవేదన

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి కళ్యాణ్ బెనర్జీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు, తనలాంటి ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి మోసాలకు బలైపోతే సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారిని ఎవరు రక్షిస్తారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవీసీ అప్‌డేట్‌తో పేరుతో స్కామర్లు రూ. 57 లక్షలు మాయం చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెస్ట్ బెంగాల్‌లోని సెరంపోర్ ఎంపి తనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా ఉందని, దానిని తాను చాలా కాలంగా దాన్ని పట్టించుకోవడం లేదని చెప్పారు. అయితే నకిలీ



అప్‌డేట్ పేరుతో తన ఫోటోను సూపర్ ఇంపోజ్ చేసి, పాన్ ,ఆధార్‌ను తప్పుగా ఉపయోగించి మోసానికి పాల్పడ్డారని తెలిపారు. అయితే ఏదో అంతర్గత లోపం వల్ల జరిగిందని చెప్పిన తన ఖాతాలో రూ. 57 లక్షలు జమ చేసిందని చెప్పారు. అయితే తనలాంటి వ్యక్తుల ఖాతాలే బ్యాంకు మోసాల బారిన పడితే, ఇక, సామాన్యులెలా ఎదుర్కొంటారు? ఆర్థిక మంత్రిత్వ శాఖ సైబర్ మోసాల నిరోధక విభాగాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కళ్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఎస్‌బీఐ కోల్‌కతా పోలీసుల సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేసింది. ఈ కేసును పూర్తిగా దర్యాప్తు చేయాలని కోల్‌కతా పోలీసు సీనియర్ అధికారులను ఆదేశించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## మహారాష్ట్రలో
## భారీ కుంభకోణం

మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

# ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా వెళ్తారు

దక్షిణాఫ్రికాలో జరగబోయే టీ20 సదస్సును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిష్కరించారు. తాను మాత్రమే కాదు.. అమెరికా తరపున ప్రతినిధులెవరూ ఆ సదస్సుకు హాజరు కాబోరని స్పష్టం చేశారాయన. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను నవంబర్ 22-23 తేదీల్లో సౌతాఫ్రికాలో జరగబోయే జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు ప్రకటిం చారు. కాబట్టి తనను తాను విశ్వగురుగా ప్రకటించుకున్న వ్యక్తి కచ్చితంగా ఆ సదస్సుకు వెళ్లి తీరతారు అంటూ మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ శనివారం ఓ ట్వీట్ చేశారు. ఇక.. 2014లో మోదీ ప్రధానిగా తొలిసారి ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటిదాకా జీ20 సదస్సులన్నింటికీ హాజరవుతూ వస్తున్నారు మోదీ. బ్రిస్బేన్, అంటాల్యా, హాంగ్‌జౌ, హాంబర్గ్, బ్యూనస్ ఎయిర్స్, ఒసాకా, రియాద్ (కరోనా కారణంగా వర్చువల్), రోమ్, బాలి, న్యూఢిల్లీల్లో జరిగిన జీ20 సదస్సుల్లో పాల్గొన్నారు. అయితే.. ట్రంప్ నేపథ్యంతో మోదీని ఇలా జైరాం టార్గెట్ చేయడం తొలి సారేం కాదు. భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగిం చాక.. ఈ ఇరు దేశాధినేతలు ఎదురుపడింది లేదు. మొన్నీ మధ్యే కౌలాలంపూర్(మలేషియా)లో జరిగిన ఏషియన్ సదస్సు మోదీ గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుబట్టారా యన. రష్యా చమురు వాణిజ్యంపై ట్రంప్ అభ్యంతరాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ట్రంప్‌కు ఎదురు పడడం ఇష్టం లేకనే మోదీ హాజరు కాలేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఎద్దేవా చేశారు. అయితే.. అక్టోబర్ 26-28 తేదీల నడుమ కౌలాలంపూర్ వేదికగా ఏషియన్ సదస్సు జరిగింది. దీపావళి పండుగ నేపథ్యంతో ఈ సదస్సుకు మోదీ హాజరు కాలేకపోయారు. వర్చువల్‌గా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. అయితే.. ఏషియన్ సదస్సుకు అనుబంధంగా జరిగిన ఈస్ట్ ఏషియా సదస్సుకు మాత్రం భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరై ప్రసంగించారు. అంతకు ముందు.. అక్టోబర్ 13వ తేదీన ఈజిప్ట్ నగరం శర్మ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి సదస్సుకు కూడా మోదీ గైర్హాజర య్యారు. చివరి నిమిషంలో ఆహ్వానం అందినందువల్ల రాలేకపోతున్నాంటూ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. తన తరపున ప్రత్యేక ప్రతినిధిగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌తో సందేశాన్ని పంపించారు. ఈ సదస్సు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసీ ఆధ్వర్యంలో జరిగిందన్నది తెలిసే ఉంటుంది. ఇదే వేదికగా ట్రంప్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు గుప్పిస్తూ.. భారత్-పాక్ యుద్ధాన్ని ఆపారంటూ ప్రకటించారు కూడా.

ట్రంప్ ఆరోపణలపై సౌతాఫ్రికా స్పందన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దక్షిణాఫ్రికాపై చాలాకాలంగానే సంచలన ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి అధ్యక్షుడైన కొన్నిరోజులకు.. ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ రామఫోసాను వైట్‌హౌజ్‌కు రప్పించుకుని మరీ శ్వేత జాతీయుల్ని ఊచకోత కోస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడేమో.. ఆ దేశంలో ఉన్న తెల్లజాతీయుల్ని నల్లజాతీయుల్ని హత్యలు చేస్తూ.. వాళ్ల భూములు, పొలాలు లాక్కుంటున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికాలో జీ20 సదస్సు నిర్వహించడం సిగ్గుచేటు అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు.

## మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు



**సీతామర్హి:** "మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు.. బిహార్‌కు తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదు" అంటూ ఆర్జేడీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం.. ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ.. బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదంటూ విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ.. రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఎన్డీఏ యువతకు కంప్యూటర్లు, క్రీడా సామగ్రి అందిస్తుండగా.. ఆర్జేడీ మాత్రం తుపాకులు ఇవ్వాలనుకుంటోందంటూ మండిపడ్డారు. ఇవాళ్టి నాయకులు తమ పిల్లలను ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెలేలు చేయాలనుకుంటున్నారు. కానీ మీ పిల్లలను మాత్రం గూండాలుగా తయారు చేయాలనుకుంటున్నారు. బీహార్ దీన్ని ఎప్పటికీ అంగీకరించదు. జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'గా మోదీ అభివర్ణించారు. బిహార్‌లో నవంబర్ 11న రెండవ దశ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ విమర్శల దాడి మరింత పెంచారు. ఆర్జేడీ ప్రచార గీతాలు, నినాదాలు వినగానే ఒళ్లు గగుర్పాటుకు గురవుతుంది. ఆ పార్టీ నాయకుల ప్రచారంలో బీహార్ పిల్లల కోసం వారు ఏం చేయాలనుకుంటున్నారో స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్జేడీ వేదికలపై అమాయక పిల్లలను గ్యాంగ్‌స్టర్లుగా మారాలనుకుంటున్నట్లు చెప్పిస్తున్నారు" అంటూ మోదీ ఆరోపించారు.

## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ :** భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ శనివారం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన ఖాతాలో వెల్లడించారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం తాను ఎదురుచూస్తున్నానని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది. ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

## 12 చోట్ల ఎన్ఐఏ దాడులు..
## కీలక పత్రాలు స్వాధీనం




**దంతేవాడ:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ, సుక్మా జిల్లాల్లోని 12 ప్రదేశాలలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఏకకాలంలో దాడులు నిర్వహించింది. 2023 అరన్‌పూర్ ఐఈడీ పేలుడుకు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా ఈ దాడులు జరిగాయి. నాడు జరిగిన పేలుళ్లలో 11 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఈ దాడులకు కుట్ర పన్నడం, లెవీ వసూలు చేయడం, ఆర్థిక నెట్‌వర్క్‌ను నిర్వహించడం తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిషేధిత సంస్థ సీపీఐ (మావోయిస్ట్)క్రియాశీల సభ్యులు, మద్దతుదారులపై ఎన్ఐఏ దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో ఎన్ఐఏ అధికారులు పలు నేరారోపణ పత్రాలు, చేతితో రాసిన లేఖలు, లెవీ రసీదులు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఐఏ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. అలాగే మావోయిస్టు పరిచయాలకు సంబంధించిన ఆధారాలు కూడా లభించాయని సమాచారం. కాగా ఇప్పటివరకు ఈ కేసులో 27 మంది అనుమానితులను అరెస్టు చేశారు. రెండు ఛార్జిషీట్లు దాఖలు చేశారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా మరిన్ని అరెస్టులు చేయనున్నామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. 2023, ఏప్రిల్ 26న, దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ ప్రాంతంలో నక్సలైట్లు.. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్(డీఆర్‌జీ)సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు. ఈ దాడిలో పది మంది సైనికులతో పాటు ఒక డ్రైవర్ అమరులయ్యారు. రోడ్డు పక్కన 50 కిలోలకు పైగా పేలుడు పదార్థాలను అమర్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ పేలుడు అత్యంత శక్తివంతంగా ఉండటంతో రోడ్డుపై ఏడు అడుగుల లోతున గుంత ఏర్పడింది. ఈ కేసును ఎన్ఐఏ చేపట్టి, ఉగ్రవాద కుట్ర, నిధుల నెట్‌వర్క్‌పై దర్యాప్తు ప్రారంభించింది.

# కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి. బీజేపీతో చీకటి ఒప్పందాలు ఉన్నాయి రేవంత్ రెడ్డికి. ఢిల్లీలో బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి రాజకీయాలు బయటపడ్డాయి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2023లో రెండు కోట్ల 73 లక్షల టన్నుల వరి ధాన్యము ఉత్పత్తి జరిగింది. మంత్రమేస్తే ఇంత దిగుబడి రాలేదు. పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించి, 24 గంటల కరంట్ తెచ్చి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీసి పంటను పెంచాము. కాళేశ్వరం కూలిందని అంటారు. హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుకు ప్రణాళిక చేసామని ముఖ్యమంత్రి అంటాడు. మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం కాదా? 7,000 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి హైదరాబాదుకు గోదావరి జలాలను ఎలా తెస్తావు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజ్, కన్నెపల్లి పంప్ హౌస్, అన్నారం బ్యారేజీ, సరస్వతి పంప్ హౌస్, సుందిళ్ల బ్యారేజీ, పార్వతి పంప్ హౌస్, నంది మేడారం రిజర్వాయర్, నంది మేడారం పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్, రాంపూర్ పంప్ హౌస్, రాజేశ్వరంపేట పంప్ హౌస్, మల్కంపేట రిజర్వాయర్, మల్కంపేట పంప్ హౌస్, ముప్పల్ పంప్ హౌస్, అప్పర్ మానేరు పంప్ హౌస్, అనంతగిరి రిజర్వాయర్, అనంతగిరి పంప్ హౌస్, రంగనాయక సాగర్ రిజర్వాయర్, రంగనాయక సాగర్ పంప్ హౌస్, మల్లన్న సాగర్ రిజర్వాయర్, మల్లన్న సాగర్ పంప్ హౌస్, కొండపోచమ్మ రిజర్వాయర్, కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్, వన్ పంప్ హౌస్ టు బస్వాపూర్ రిజర్వాయర్. ఇవన్నీ కూలినయా? ఇవన్నీ కనిపించడం లేదా రేవంత్ రెడ్డి? రిజర్వాయర్ల కింద పంట పండడం లేదా? పంట పండేది నిజం. రైతుల కళ్ళల్లో ఆనందం నిజం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మందిని తొక్కడం..**
**మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం**

మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం అని



మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడు ఈ ముఖ్యమంత్రి అని విమర్శించారు. సీఎం గంటన్నర సేపు ప్రెస్ మీట్ చూసినవారికి రేవంత్ రెడ్డి మానసిక స్థితిపై సందేహం కలుగుతుంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డదారులు తొక్కినా ఫలించకపోవడంతో ఆ ఫ్రస్టేషన్లో గంటన్నరసేపు అడ్డమైన చెత్త వాగాడు. ఈ ప్రభుత్వం నడపడం మాకు చేతకావడం లేదని ముఖ్యమంత్రి మాటల్లో తేలిపోయింది. రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నాడు.. రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడిగాడు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటేయమని అడిగారు. ఆనాడు టీడీపీలో ఉండి వైఎస్సార్ పావురాల గుట్టలో పావురం అయ్యాడు అని ఎలా అన్నావు.. కాంగ్రెస్ ప్రభుత్వ జలయజ్ఞాన్ని ధనయజ్ఞమని నువ్వే అన్నావు కదా రేవంత్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డిని పట్టుకొని క్విడ్ ప్రోకో కింద లక్ష కోట్ల అవినీతి చేశాడని చెప్పింది నువ్వే కదా.. కాంగ్రెస్ పాలనలో తన తండ్రి చనిపోతే దహన సంస్కారాల అనంతరం స్నానానికి నీళ్లు లేని పరిస్థితి ఉండేదని చెప్పుకున్న మనిషి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పాలనలో 6 గంటల కరెంటు రాలేదు. కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో పొద్దున మూడు గంటలు సాయంత్రం మూడు గంటల కరెంటు ఇచ్చారు. 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తినే కంచంలో ఉమ్మిచ్చే రకం.. కేసీఆర్ కట్టిన కమాండ్ కంట్రోల్ రూమ్, సచివాలయంలో కూర్చునేది నువ్వే కదా రేవంత్ రెడ్డి. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు మల్లన్న సాగర్ ద్వారా మూసీకి తెస్తానని చెప్పింది నువ్వే కదా. అప్పులపై పూటకో మాట, చిల్లర మాటలు తప్ప రేవంత్ రెడ్డి చెప్పేది ఏం లేదు. కేసీఆర్ పాలనలో మొత్తం చేసిన అప్పులు 2,80,000 కోట్లు అని పార్లమెంట్లో బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానం.. 11 ఆగస్టు 2025 న బీజేపీ ఎంపీ రఘునందన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇది. తెలంగాణ అప్పులపై అడిగింది బీజేపీ ఎంపీ, చెప్పింది కేంద్ర ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్టేట్ టాక్స్ ఓన్ రెవిన్యూ ఆవరేజ్ గ్రోత్ రేట్ 15 శాతం. సెప్టెంబర్ 2025లో కాగ్ ఇచ్చిన రిపోర్ట్‌లో జీఎస్టీ వృద్ధిరేటులో తెలంగాణ సాధించిన వృద్ధిరేటు 5 శాతం. దేశంలో చివరి స్థానంలో తెలంగాణ ఉంది. సెప్టెంబర్ 2024లో o1 తెలంగాణ వృద్ధిరేటు o1 శాతం. సెప్టెంబర్ 2023లో o33 తో తెలంగాణ వృద్ధిరేటు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఎందుకు తెలంగాణ రాష్ట్రం వృద్ధిలో తిరోగమనం పడుతుంది. రేవంత్ రెడ్డి వసూళ్ల వల్ల, కమీషన్ల వల్ల జీఎస్టీ తగ్గింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది. రోడ్ టాక్స్ తగ్గింది. కేసీఆర్ పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం 3,47,000కు పెరిగింది. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న అగ్రగామి రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. 2014లో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ 62,000 కోట్లు. 2023లో 2,30,000 కోట్ల ఆదాయంతో ఈ రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.


# సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం కనిపిస్తోందని

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. ఫ్రస్టేషన్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. భాజపాపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు భాజపాపై నిందలు వేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం అంటూ.. మీ మిత్రుడు బిహార్‌లో హామీ ఇచ్చారు. 7 కోట్ల మంది ఉన్న బిహార్‌లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చెట్టాపట్టాలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారని ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. పాముకు పాలు పోసి పెంచినట్టు.. పాతబస్తీలో ఎంఐఎంకు అవకాశం ఇస్తే ఈరోజు విష నాగుల మాదిరిగా పరిస్థితి తయారైంది అని ఆందోళన వ్యక్తంచేశారు.



# తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలి

**హనుమకొండ :** తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలని, 010 హెడ్‌ఆఫ్ అకౌంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లించాలచబడే విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ నూతన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యావ్యవస్థకు మోడల్ స్కూల్స్ ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల సేవా నిబంధనలు ఇంకా అసమగ్రంగానే ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్స్ టీచర్లను సాధారణ పాఠశాల ఉపాధ్యాయయులతో సమానంగా గుర్తించి, మోడల్ స్కూల్స్ సొసైటీని రద్దుచేసి స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయాలన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు గెజిటెడ్ హోదా కల్పించా లని, అనంతరం పదోన్నతి అవకకాశం కలిపంచాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో పీజీటీలకు ప్రిన్సిపాల్స్‌గా, టీజీటీలకు పీజీటీలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి, మిగిలిన ఖాళీలకు నూతన నోటిఫికేషన్ విడుదలచేసి నియామకం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ కట్కూరి మహేందర్, వైస్ ప్రెసిడెంట్ గోపగాని విక్రమ్, ట్రెజరర్ ఎడ్ల రమేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి.శ్రీధర్‌రెడ్డి, భాషబోయిన గంగరాజు, అన్వర్‌పాషా, రామగిరి రాజు, బొందిలి కళ్యాణ్‌సింగ్, శశికుమారి, కంఠాత్మకూర్ రమేశ్, రేనుకుంట్ల శ్యాంకుమార్ పాల్గొన్నారు.




# స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది

**హైదరాబాద్:** స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం రాలేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హరియాణాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కొనసాగుతోందని తెలిపారు.

ఎన్నికల సంఘాన్ని భాజపా ప్రభావితం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈసీని గుప్పిట్లో ఉంచుకొని ఓట్ల అవకతవకలకు భాజపా పాల్పడుతోందన్నారు. దీనిని రాహుల్ గాంధీ ఇప్పటికే ఆధారాలతో సహా నిరూపించారన్నారు. హరియాణాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రజలంతా భావించారని, అందుకు వ్యతిరేకంగా భాజపా గెలిచిందని అన్నారు. “ హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయి. ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయి. పక్క రాష్ట్రాల్లోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చారు. బిహార్‌లో తమకు బలం లేని చోట.. ఓట్లను భాజపా తొలగిస్తోంది. ఈసీని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే.. సమాధానం లేదు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈసీ.. ఒకే పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోంది. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు” అని విమర్శించారు.



## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు” అని కిషన్ రెడ్డి అన్నారు. తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. “కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?” అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన ‘ఫెయిల్యూర్ ప్రభుత్వం’ అని ఆయన దుయ్యబట్టారు.

## ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## పతాకస్థాయికి చేరిన ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

ప్రచార బాధ్యతలను భుజాన వేసుకుని విస్తృతంగా పర్యటిస్తున్నారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్.రాంచందర్‌రావు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రూపంలో తొలి పరీక్షను ఎదుర్కొంటున్నారు. ర్యాలీలు, పాదయాత్రలు, బైక్ ర్యాలీలు, మార్నింగ్ వాక్‌ల రూపంలో ప్రచారం సాగుతోంది. కేంద్ర మంత్రులు బండి సంజయ్, శ్రీనివాసవర్మ, గజేంద్ర షెకావత్, ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఉప నేత పాయల్ శంకర్‌తోపాటు ఏపీ మంత్రి సత్యకుమార్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు.

**కారు స్టీరింగ్‌ను తిప్పుతున్న కేటీఆర్**

కాంగ్రెస్, బీజేపీ కంటే ముందే ప్రచారాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్.. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత అభ్యర్థిత్వాన్ని ఇతర పా ర్టీల కంటే ముందే ఖరారు చేసింది. నియోజకవర్గం పరిధిలోని డివిజన్లకు ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలను ఇన్‌చార్జీలుగా ప్రకటించి మూడు నెలల ముందే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టింది. పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి నివాసం నుంచే పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీతో వార్‌రూమ్‌ను ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్‌తో పాటు 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొందరు ముఖ్య నేతలను ప్రధాన ప్రచారకర్తలుగా ప్రకటించారు. నియోజకవర్గాన్ని 61 క్లస్టర్లుగా, 200కు పైగా బ్లాకులుగా విభజించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు ఆ స్థాయి నేతలు 60 మందికి ప్రచార సమన్వయ బాధ్యతలు అప్పగించారు. అన్ని రకాల ప్రచార పద్ధతులను బీఆర్ఎస్ ఆచరణలో పెడుతూ ప్రతి ఓటర్‌ను చేరుకునే ప్రయత్నం చేస్తోంది. రేవంత్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీల అమల్లో వైఫల్యాలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి, హైడ్రా కూల్చివేతలను ప్రచార అస్త్రాలుగా సంధిస్తోంది. కేటీఆర్ బీఆర్ఎస్ ప్రచారానికి సారథ్యం వహిస్తూ రోడ్ షోల ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. చివరి రోజున కేటీఆర్, హరీశ్‌రావు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని చుట్టి వచ్చేలా వేర్వేరుగా బైక్ ర్యాలీలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 11వ తేదీన జూబ్లీహిల్స్ ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. 14న ఫలితాలు ప్రకటించనున్నారు.

## సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు.. ఆకట్టుకున్న సైకత శిల్పం



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి ఆధ్వర్యంలో పీవీ మార్గ్‌లోని ఎన్టీయార్ గార్డెన్ వద్ద జరిపిన సంబరాల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. అంతర్జాతీయ సైకత కళాకారుడు ఆకునూరు వరప్రసాద్.. హుస్సేన్ సాగర్ తీరాన రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందించారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం పల్లెవాడ గ్రామానికి చెందిన ఆకునూరు బాలాజీ వరప్రసాద్.. సైకత కళలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కించుకున్నాడు. పలు ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని ఎన్నో బహుమతులు సాధించాడు. 2022లో ఒడిశాలోని కోణార్క్ చంద్రభాగా సముద్ర తీరంలో జరిగిన అంతర్జాతీయ శిల్ప కళోత్సవంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. 2018లో జరిగిన అంతర్జాతీయ సైకత కళా పోటీల్లో 28 దేశాల నుంచి 104 మంది పోటీ పడగా మొదటి బహుమతి సాధించి సత్తా చాటాడు. తాజాగా హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటిదీపోత్సవంలోనూ తన కళ ప్రదర్శించాడు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హుస్సేన్ సాగర్ తీరంలో తన శాండ్ ఆర్ట్‌తో ఆకట్టుకున్నాడు.

**ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో..**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో %ాఖ జీూజ% ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం రేవంత్‌కు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చట్టం ముందు అందరూ సమానమే..సీఐ హనోక్




**బెల్లంపల్లి,నవంబర్08(సూర్యరేఖ)** బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలో ఉంటున్న రౌడీషీటర్లను పోలీసు అధికారులు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ చహనోక్ స్వయంగా పాల్గొని,ప్రతి రౌడీషీటర్‌తో వ్యక్తిగతంగా మాట్లాడారు.చట్టం ముందు ఎవరు పెద్దవారైనా,చిన్నవారైనా అందరూ సమానమని, అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.సమాజంలోశాంతి,భద్రత కాపాడటంలో ప్రతి పౌరుడి బాధ్యత ఉందని గుర్తుచేశారు. రౌడీషీటర్లు మంచి మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. సీఐ చహనోక్ నేతృత్వంలో బెల్లంపల్లి రూరల్ పోలీసులు నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేస్తున్నారు.ప్రజల సహకారంతో నేర రహిత సమాజం నిర్మాణమే తమ లక్ష్యమని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ హనుక్,టూటౌన్ ఎస్ఐ.కిరణ్ కుమార్,తాళ్ల గురజాల ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభు పూజారి చేతుల మీదుగా భక్త కనకదాస్ 538వ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్08(సూర్యరేఖ)** కార్వాన్ పరిధిలోని జాఫర్ గూడ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యాలయ సహాకార్యదర్శి ప్రభు పూజారి తన నివాస కార్యాలయంలో భక్త కనకదాస్ 538వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్త కనకదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...శ్రీభక్త కనకదాస్ ఒక్క గొప్ప భక్తుడు అని వారి జన్మ కర్ణాటకలోని హవేరి జిల్లాలో కాగినేలె గ్రామంలో 1509లో జన్మించినారని,వారి తండ్రి పేరు బీరప్ప,తల్లి పేరు బిచ్చమ్మ,లు కనకదాస్ రాజవంశంలో జన్మించారన్నారు.మానవ కళ్యాణ అభివృద్ధి కోసం చాలా కృషి చేసినారని రచయితగా గాయకునిగా కీర్తనలు పాడుతూ ఎందరో జీవితాలకు అర్థం,పరమార్థం బోధించి చరిత్రపుటల్లో ఎంతో పేరు గాంచిన మహా భక్తుడని ప్రభు పూజారి కొనియాడారు.

## గ్రీన్ బెల్లంపల్లి ఉద్యమానికి మహిళా మండలి స్పందన




**బెల్లంపల్లి,నవంబర్ 08(సూర్యరేఖ)**గ్రీన్ బెల్లంపల్లి మూమెంట్‌ను స్వాగతిస్తూ బెల్లంపల్లి మార్వాడి రాజస్థానీ మహిళా మండలి సభ్యులు తమ వంతు బాధ్యతగా హనుమాన్ మందిర ప్రాంగణంలో పలు మొక్కలు నాటారు.అలాగే వాటి సంరక్షణ బాధ్యతలను కూడా స్వీకరించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రీన్ బెల్లంపల్లి టీంకన్వీనర్ బొంతల శ్రీనివాస్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానికి సంరక్షణ చేస్తేనే పచ్చని బెల్లంపల్లి సాధ్యమవుతుంది"అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు వారికి గ్రీన్ బెల్లంపల్లి టీంతరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 20ఏళ్ల కల నిజం రఘుపతి గుట్టకు సీఎం వరం

**రామాయంపేట,నవంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ ప్రజల ప్రభుత్వం,మన ప్రజాహిత నాయకుడు ముఖ్యమంత్రి వారి ఆప్యాయ దృష్టితో రఘపతిగుట్ట గ్రామానికి 20ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నిజమైంది.గ్రామ అభివృద్ధి దిశగా సీఎం ఆదేశాల మేరకు రూ.2 కోట్ల 60 లక్షల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణానికి మంజూరు లభించింది.ఈ సందర్భంగా గ్రామంలో ఆనందం నెలకొంది. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కలిసి రహదారి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు పరిశీలన చేస్తూ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ..."ఇది మాకు దశాబ్దాల కల.మా



గ్రామ అభివృద్ధి వైపు సీఎం దృష్టి నిలవడం పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు. ప్రజలతో పాటుగా స్థానిక యువత, మహిళా సంఘాలు,రైతు ప్రతినిధులు ఈ సర్వేలో పాల్గొని సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు."ప్రజల ఆశయాలు నిజం చేసే ప్రజా ప్రభుత్వం ఇదే" గ్రామస్థుల అభిప్రాయం.

## ఘనంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**నిజాంపేట,నవంబర్08(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టామని ఆ ఎల్లమ్మ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరచాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్,గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు,మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ వై. వెంకటేశం సిద్దగౌడ్ అబ్బారెడ్డి అంజాగౌడ్, అంజిరెడ్డి బొమ్మన మల్లేశం వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, బన్నీగౌడ్,గరుగుల శ్రీనివాస్ కాకి రాజయ్య రాజు బిక్షపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఉచిత మెగా వైద్య శిబిరం..



**నిజాంపేట,నవంబర్8(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం రెండవ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు.రెండవ రోజు ప్రజల నుండి మంచి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వధువివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించిన కంటరెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,నవంబర్08(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన బూరుగుపల్లి పెంటవ్వ లింగయ్య,ల ప్రథమ పుత్రిక భాగ్యలక్ష్మి,వివాహానికి శనివారం కంటారెడ్డి తిరుపతి రెడ్డి,సహకారంతో ఆయన సన్నిహితుల ద్వారా వధువు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్మేటినాగ రాజు,యూత్ అధ్యక్షులు మావురం రాజు,లచ్చపేట రాములుగౌడ్, పంపరి నగేష్,తాడేం మహేష్,బూరుగుపల్లి రాజు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాయిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం**



**రామాయంపేట,నవంబర్ 08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసాయిపేట మల్లేశం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతం రావు,కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి,బండారి మహేందర్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అన్నారు.మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల బృందం ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచితంగా వైద్య సేవలు,పరీక్షలు నిర్వహించగా ఆపరేషన్ అవసరమున్న రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు చేయించేందుకు సదుపాయాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందనీ,ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అగ్రగామిగా తీసుకుంటుందనీ నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ కాలంలోనే రాష్ట్ర పరిపాలనను ప్రజలందరికీ సమన్యాయం చేసే దిశగా నడిపిస్తున్నారని అభినందించారు.

## సోయాబీన్ కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి..

**పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్**



**నాగల్ గిద్ద,నవంబర్08 (సూర్యరేఖ)** సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మనూర్ పిఏసిఎస్సి చైర్మన్ శ్రీకాంత్ అన్నారు.శనివారం నాగల్ గిద్ద మండల కేంద్రంలో మార్కెఫెడ్. పిఏసిఎస్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోయాబీన్ కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంజీవ్ పటేల్, పిఏ సిఎస్సి కార్యదర్శి జనార్దన్, నాయకులు మోహన్ రెడ్డి మారుతి,బసవరాజ్,తదితరులు పాల్గొన్నారు

# రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**ఉప్పల్,నవంబర్08(సూర్యరేఖ)**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో రామంతపూర్ గాంధీనగర్ లో నాలుగు కోట్ల ప్రజల గుండె చప్పుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు సంబరాలు జరుపుకొని మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు.ఆరు పథకాలు అమలు జరుగుతున్న ప్రతిపక్షాలు కావాలని లేనిపోని ఆరోపణలు చేసి



అమలు కావడం లేదని ప్రచారం చేయడం తగదని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, రామంతాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లప్ప, శ్రీకాంత్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలీల్ పాషా, మొగిలి లింగం,రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ బెస్త భాస్కర్ శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ అరుణ్ సాయి సామ్యూల్ ముత్యాల జంగయ్య,సీమ కళ్ళ అరుణ్ సాయి




జంగయ్య చిన్న మొహమ్మద్ నయీమ్,శగా శ్రీధర్,బుల్లెట్ అశోక్, స్వామి,సూరి,ఐకాన్ మధు, సాయన్న,సాయి,గౌతమ్, నాగమల్లయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఎంపీ..

**కొల్చారం,నవంబర్ 08(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం ఉదయం షాపులు,హోటల్,లు,ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించడంతో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఎంపీ తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ సురేష్ షేట్కర్,మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొహినుద్దీన్ కలిసి మధ్యాహ్నం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మంచి స్పందన వచ్చిందని తప్పకుండా చేయి గుర్తుకు ఓటు వేస్తామని అన్నారని తెలిపారు. ప్రచారంలో ఎంపీ సురేష్ సెట్కర్,మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొహియుద్దీన్ లు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ...పది సంవత్సరాలు అధికారంలో బీఆర్ఎస్,బిజెపి పార్టీలు ప్రజలకు ఒర్గబెట్టిందేమీ లేదని వారు తెలిపారు. గత పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం



చెప్పారని వారు గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ప్రజలు పట్టం కడతారని వారు తెలిపారు.ఈ ప్రచారంలో అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హోమియోపతి ఆసుపత్రిలో పండ్లు పంపిణీ





ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,నవంబర్ 08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా హబ్సిగూడ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు.ఉప్పల్ ఇన్చార్జ్ మందముల పరమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హబ్సిగూడ లోని హోమియోపతి హాస్పిటల్లో 100 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... ఇళ్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు,రైతులకు సహాయం యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల సంకేతాలని పేర్కొన్నారు.పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ గుమ్మల భాను పాషా భాస్కర్ సుమిత్,తరుణ్ ఆసుపత్రి డాక్టర్లు పాల్గొన్నారు.

# తిరుపతి రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, నవంబర్08(సూర్యరేఖ)** హైదరాబాద్ నోవోటల్ రోడ్ లోని హైటెక్స్ హాల్ లో శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి కుమార్తె రచనరెడ్డి,అన్నుమాన్ రెడ్డి వివాహ వేడుకలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎనుముల తిరుపతిరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఓమౌజయా: శ్రీ భవతి క్షేత్రం ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,నవంబర్08(సూర్యరేఖ)** కీసరలోని గౌదుమకుంటలో గల ఆధ్యాత్మిక కేంద్రం ఓమౌజయా శ్రీభవతి క్షేత్రంను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ప్రధానంగా ఆధ్యాత్మిక సాధన,గురుభక్తి,కలయిక మరియు సేవాభావాలు చురుగ్గా ఉంటాయని, భక్తులు ఒకతరు మంగళకార్యాలు కీర్తనలు, సమూహ భజనలు నిర్వహిస్తారు.క్షేత్ర సమీపంలో సామూహిక సేవా కార్యక్రమాలు(ఉచిత భోజనం, సంకల్ప సేవ)కూడా జరుగుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమాయూజాయా శ్రీపరామోజి బ్రహ్మ శాస్త్రజ్ఞ,శ్రిరుషి ప్రజ్ఞానంద స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నవ వధూ..వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**కొల్చారం,నవంబర్08 (సూర్యరేఖ)** కొల్చారం మండలం అంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఇంద్రసేనారెడ్డి కుమారుని వివాహం హిమాయత్ నగర్ లో శనివారం జరిగింది.ఈ వివాహానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై నవ దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.ఆమె వెంట సీనియర్ జర్నలిస్ట్ చౌరిగారి నాగభూషణం, కొల్చారం మండలంకు చెందిన సీనియర్ నాయకులు, మొహీనుద్దీన్ మేఘమాల సంతోష్ కుమార్, కొమ్ముల యాదయ్యగౌడ్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 11వ జోనల్ మీట్..

**గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించిన డిఎస్పి ప్రసన్నకుమార్**



**కొల్చారం,నవంబర్,08(సూర్యరేఖ)** గత మూడు రోజులుగా మెదక్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో జరుగుతున్న రాజన్న సిరిసిల్ల జోనల్ స్థాయి గేమ్స్ ముగింపు కార్యక్రమానికి మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థినుల కు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రిన్సిపాల్,లు పద్మావతి,సత్యవతి,అనురాధ సంధ్యారాణి,వర్గల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు,వివిధ స్కూల్,ల పీడీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎదుగుదల చూడలేక ఆరోపణలు..

**చట్టపరంగా చర్యలకు సిద్ధం..**

**టిపిసిసి ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్**



**బెల్లంపల్లి,నవంబర్08(సూర్యరేఖ)** టిపిసిసి ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ తనపై వస్తున్న లేనిపోని ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ నుండి ఫోన్ ద్వారా మాట్లాడుతూ...నా ఎదుగుదల ఊర్వలేకనే కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు సృష్టిస్తున్నారు.ప్రజల్లో నాకు ఉన్న విశ్వాసం, అందరితో కలిసిమెలిసి పనిచేయడం కొందరికి నచ్చడం లేదని అన్నారు.అలాంటి వారిపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేసి,చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. ప్రజా నాయకుడిగా ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి సేవ చేయడం నా ప్రధాన ధ్యేయం..నేను అదే చేస్తుంటే,కొందరు రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో అబద్ధ ప్రచారం చేస్తున్నారని బండి ప్రభాకర్ యాదవ్ పేర్కొన్నారు.కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటానని ఆయన హితవు పలికారు.లక్ష్మణ్ అనే వ్యక్తి చేసిన ఫోన్ కాల్ ద్వారా వచ్చిన కొన్ని వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేస్తూ ఆ మాటలకు నాకు ఎలాంటి సంబంధం లేదు.ఇవన్నీ నాపై చెడు ప్రచారం చేయడానికి చేసే ప్రయత్నాలు మాత్రమే అని అన్నారు.ప్రజల్లో నేను సాధించిన విశ్వాసం ప్రేమ చూసి కొందరు అసహనం చెంది,తప్పుడు ప్రచారంతో నన్ను దెబ్బతీయాలని చూస్తున్నారు. కానీ నిజం ఎప్పటికీ నిలుస్తుందని బండి ప్రభాకర్ యాదవ్ ధైర్యంగా పేర్కొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకం







హైదరాబాద్ సీపీ సజ్జనర్

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్08(సూర్యరేఖ)** హైదరాబాద్ పేట్ల బురుజులోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్లో శనివారం జరిగిన సెరిమోనియల్ పరేడ్లో హైదరాబాద్ సీపీ సజ్జనర్ పాల్గొని సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగ సిబ్బంది పాత్ర కీలకమని హైదరాబాద్ సీపీ సజ్జనర్ అన్నారు.పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.దశాబ్దాల చరిత్రగల సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగానికి మంచి పేరు ఉందని,సిబ్బంది నిబద్ధత,అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. కుటుంబసభ్యులకు ప్రాధాన్యం ఇస్తూ,ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ప్రతి రోజు విధిగా వ్యాయామం చేయాలన్నారు.ప్రతి ఒక్కరు సమయాన్ని వృథా చేయకుండా నైపుణ్యాన్ని నేర్చుకోవాలని వృత్తి రీత్యా పోలీస్ శాఖలో వస్తోన్న నూతన పోకడలను అందిపుచ్చుకోవాలన్నారు. ఏఆర్ కు చెందిన 1044 మంది ఈ పరేడ్ ని నిర్వహించారు. అందులో సిటీ సెక్యూరిటీ గార్డు,స్వాట్,క్విక్ రియాక్షన్ టీమ్,సిటీ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తదితర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. పరేడ్ అనంతరం ఏఆర్ సిబ్బందితో నేరుగా సీపీ మాట్లాడారు.పనితీరుతో పాటు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురాగా,వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణాన్ని సందర్శించి క్రెచ్,ఆర్మ్స అండ్ అమ్మునిషన్ స్టోర్ రూమ్,ఆర్మ్స వర్క్ షాప్,బ్యారక్స్ వంటి అన్ని విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం హెడ్ క్వార్టర్స్లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి,మెరుగైన పోలీసింగ్ కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఐపీఎస్,అదనపు డీసీపీలు ఎన్.భాస్కర్ బి.కిష్టయ్య టి.కరుణాకర్ డి.సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





మహిళలకు చీరలు పంపిణీ..

**ఉప్పల్,నవంబర్ 08(సూర్యరేఖ)** రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన సందర్భంగా నాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద టిపిసిసి లేబర్ సెల్ ఉపాధ్యక్షులు, మేడ్చల్ జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ సీనియర్ నాయకులు,మహిళా నాయకురాలు రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వి.ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలోనే నెం-1 ముఖ్యమంత్రిగా హామీలు ఇచ్చిన అన్ని పథకాలు అమలు చేయడంలో నెం.1 ముఖ్యమంత్రిగా ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.మరో 10 సంవత్సరాల పాటు రేవంత్ రెడ్డిని కొనసాగుతారని అన్నారు.ఆయన సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల సంతోష్ రెడ్డి,నర్సింగ్ రావు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి,షరీఫ్ ఉద్దిన్ సాయిబాబా, ప్రేమ్ కుమార్ గౌడ్ యాదయ్య అజీమ్,శ్రీనివాస్ రెడ్డి, ఎర్రకుంట నవీన్ ప్రవీణ్ ఈసుఫ్,శాంతి గార్డెన్ నరేష్, విజయ్ ఫిరోజ్,రేవంత్,శ్రీనివాస్ రెడ్డి,కుమార్, సద్దాం, మహిళా అధ్యక్షురాలు ఉమ,శాయిని మమత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో పీసీసీ నాయకులను కలుసుకున్నారు ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్

**బెల్లంపల్లి,నవంబర్08(సూర్యరేఖ)** గాంధీభవన్‌లో టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి,అభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల వివరాలు వారికి తెలియజేశారు.అలాగే మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి తమ వంతు సహకారం అందించాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి జమ్మికుంట విజయ్,నేన్నెల సర్పంచ్ తోట శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెంకట్ యాదవ్, పట్టణ మైనార్టీ నాయకులు ఖదీర్,తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేదలకు వృద్ధులకు తోపుడు బండి ఫౌండేషన్ రగ్గులు పంపిణీ..



**ఖమ్మం జిల్లా/కల్లూరు,నవంబర్08(సూర్యరేఖ)** కల్లూరు సిఎస్ఐ చర్చి ముత్యాలమ్మ గుడి రోడ్,లో చలి తీవ్రత పెరుగుతున్న తరుణంలో పేదలు వృద్ధులు,అనాధలు చలికి తట్టుకోలేక వణుకుతున్నారు.ఈ పరిస్థితుల్లో వారికి కొంత వెచ్చదనం,మానవత్వపు మమకారం అందించేందుకు తోపుడు బండి ఫౌండేషన్ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఏడాది ముందుకు వచ్చారు.ఈ తోపుడు బండి సాదిక్ అలీ మానవతా తత్వానికి ఆయన చెప్పిన మాట "మన చేతులు సహాయం చేయాలి,మన హృదయం మానవత్వం చూపాలి "ఈ స్ఫూర్తితో ఆయన ఆత్మీయ సహచరురాలు ఉష సాదిక్ అలీ మానవ సేవా మార్గంలో ముందుకు సాగుతున్నారు.దుప్పట్లు పంపిణీ చేయడానికి చంద్ర మోహన్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చాడు.పేదలకు రక్షణ కల్పించాలనే ఆలోచనతో ఆయన మద్దతుతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉష సాదిక్ అలీ,దయాల కిషోర్, దత్ శ్యామల నసీర్,మేరీ గోల్డ్,వేణు పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే బనోత్ శంకర్ నాయక్ కుమార్తె వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన రేగళ్ల సతీష్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 08(సూర్యరేఖ)** మహబూబాబాద్ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బనోత్ శంకర్ నాయక్,సీతా మహాలక్ష్మి దంపతుల కుమార్తె తేజస్వి,తేజ వివాహ వేడుక హైదరాబాద్‌లోని అంథాయిపల్లి వద్ద ఎస్ఎన్ ఆర్ పుష్ప ఫంక్షన్ హాల్‌లో ఘనంగా,సాంప్రదాయ బద్ధంగా జరిగింది.ఈ వేడుకకు పలువురు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు అభిమానులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.తెలంగాణ రాష్ట్ర యువ నేత,సీనియర్ నేత రెగల్ల సతీశ్ రెడ్డి,సీనియర్ నాయకుడు కొప్పుల కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు.వారు నూతన వధూవరులకు సుఖసంతోషాల, ఆనందభరితమైన శాంతిమయమైన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షించారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..




**మంచిర్యాల,నవంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి,మిఠాయి పంచి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా టిఎన్జీవో పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ అభివృద్ధి కొరకు ఉద్యోగులందరూ కృషి చేయాలని తెలిపారు.ఈ జన్మదిన వేడుకల్లో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి,తిరుపతి,రామ్ కుమార్ సంయుక్త కార్యదర్శి సునీత ప్రభు,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ లక్షెట్టిపేట్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్,జిల్లా కమిటి సభ్యులు మోసిన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో నిర్లక్ష్యం విడనాడాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**నిజాంపేట,నవంబర్08(సూర్యరేఖ)** కుటుంబ యాజమాని మరణిస్తే తక్షణ ఆర్దిక సహయం కింద 20 వేల ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని(ఎఫ్ ఎన్ బియస్) అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.శనివారం నిజాంపేట మండలం కేంద్రంలో డిబిఎఫ్ అధ్వర్యంలో పథకంపై అవగహన కల్పించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ...కుటుంబ యాజమాని మగ,ఆడ ఎవరైన18 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు లోపు వారు ప్రమాదవశాత్తు లేదా సహజంగా మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులని శంకర్ చెప్పారు.పేద,మధ్యతరగతి కుటుంబ యజమాని మరణిస్తే అకుటుంబం ఆర్దిక ఇబ్బందులు ఎదుర్కోంటారన్నారు.2017 సంవత్సరం నుండి మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈపథకానికి అర్హులన్నారు.ఈ పథకంపై



ప్రజలకు ప్రభుత్వం, సామాజిక సంస్థలు అవగహన కల్పించాలని శంకర్ కొరారు.ఈ పథకం కోసం దరఖాస్తు తోబపాటు మరణించిన కుటుంబ యజమాని మరణ ధృవీకరణ పత్రంతో పాటు అధార్ కులం అదాయం,కుటుంబ వారసత్వ సర్టిఫికేట్, ఐకెపి అధికారుల నుండి నొద్యూ సర్టిఫికేట్ తీసుకొని మి సేవ లేదా తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొవాలని కోరారు.అనంతరం రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు నరెష్ తల్లి మైసవ్వ ఇటీవల చనిపోయినందున ఆ కుటుంబానికి పరామర్శకుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ కొమ్మాటఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,కొమ్మాట బాబు యంఅర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ కొమ్మాట సుధాకర్,టంకరి నవీన్, భిక్కనూరు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర బావిని పూడ్చి వేయండి..

**ఖమ్మం జిల్లా/కల్లూరు,నవంబర్08(సూర్యరేఖ)**కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గృహాల మధ్య భావి ఉండటంతో ప్రమాదకరంగా మారింది పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి,మండల పంచాయతీ అధికారిని ఎంపీడీవోను కోరుతున్నారు. 50 గృహాల మధ్య బహిరంగంగా ప్రమాదకరంగా ఉందని డ్రైనేజీ కాలువనీరు బావిలోకి చేరి దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ఇబ్బందికరంగా ఉందని దానిని వెంటనే పూడ్చివేయడం లేదా పెన్సింగ్ తో మూత వేయడం లాంటిది చేయాలని మరల పాడు గ్రామ ఎస్సీ కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియపరిచిన పట్టించుకోవడంలేదని ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా కార్యదర్శి ఉంటున్నారని ఈ ప్రాంతంలో నిత్యం పెద్దలు చిన్నపిల్లలు తిరుగుతూ ఉంటారని,తగు జాగ్రత్తలతో దీనిపై వెంటనే గ్రామ,మండల స్థాయి,అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలుపుతున్నారు.ఈ విషయమై ఎంపీడీవో చంద్రశేఖర్ ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి ద్వారా వివరాలు తీసుకొని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పత్తికి గిట్టుబాటు ధర అందించాలి



**దామరగిద్ధ,నవంబర్08(సూర్యరేఖ)** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంటలు పూర్తి స్థాయిలో పతనమాయ్యయని,పత్తికి గిట్టుబాటు ధరను అందించాలని ప్రజలు కోరుతున్నారు.కాగా అరకొరగా ఉన్న పత్తిపంటలు ప్రభుత్వం పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.జిల్లాలోని పత్తి రైతులు కోరుకుంటున్నారు.అదేవిధంగా కొనుగోలు పంటలో కొనుగోలు పక్రియ వేగవంతం చేసి రైతులకు సహకరించాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కు భంగపాటు తప్పదు..

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందె లక్ష్మణ్ రావు**

**మణికొండ,నవంబర్08(సూర్యరేఖ)**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు దిమ్మ తిరిగే తీర్పును ఇవ్వడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందె లక్ష్మణ్ రావు అన్నారు.కాంగ్రెసు పార్టీ తోడులేకుంటే ముస్లింలకు మనుగడ లేదంటూ అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న కాంగ్రెసు నాయకులపై మైనారిటీలలో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోందని వివరించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లింల గౌరవాన్ని తాకేలా మాట్లాడిన ఈ నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పడం జరుగుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెసు పార్టీకి గట్టి బుద్ధి చెప్పడం జరుగుతుందని వివరించారు.ప్రజా సంక్షేమ పథకాలను నిలిపేస్తామని,రేషన్ కార్డులను ఇవ్వమని బెదిరింపులకు లోబడే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు.సంక్షేమ పథకాల కోసం ఖర్చు అవుతుందని ఎవడబ్బ సొమ్మని ప్రజలు తీవ్ర వ్యాఖ్యలు చేశారని వివరించారు. ఉపఎన్నికలలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కారు గుర్తుకు ఓట్ల వర్షం కురిపించి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు శపథం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ వెంకటేశ్ రాములు కృష్ణా,యాదగిరి,ప్రభాకర,ముషీరాబాద్ వెంకటేశ్ శ్రీనివాస్ మల్లికార్జున్ రవికుమార్ ఫయాజ్, విగ్నేష్,ప్రేమ్ షా,బి.కిరణ్ కుమార్ మణికొండ యాలాలకిరణ్,ఎం.బాబురావు వాసవి పుష్ప రాధిక జ్యోతి ప్రభు,తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయం

**డిజ్వర్ సింగ్**

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్08(సూర్యరేఖ)**జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసమై శ్రీనగర్ కాలనీలో పడాల రాంరెడ్డి కళాశాల పరిసర ప్రాంతాలల్లో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు డిజ్వర్ సింగ్ పార్టీ నాయకులు కార్యకర్తల బృందంతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిజ్వర్ సింగ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైనదని,లక్ష కోట్లు అప్పు తెచ్చి ఏం చేస్తున్నారని,సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వన్నీ కౌరవ సేనలా ప్రతి డివిజన్ లో ఇద్దరు చొప్పున మంత్రులను దింపిదన్నారు.కాంగ్రెస్ అభయ హస్తం కాదని రేవంత్ రెడ్డిది భస్మాసుర హస్తమని అన్నారు.



ఎంఐఎం ఎవరి కోసం ప్రచారం చేస్తుందో ప్రజలు గమనించాలని కోరారు.బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం జూబ్లీహిల్స్ ప్రజలు ఐక్యంగా నిలబడి హృదయ పూర్వకంగా ఓటు వేయాలని,తోటి వారితో వేయించాలని జూబ్లీహిల్స్ ప్రజలకు డిజ్వర్ సింగ్ నొక్కిచెప్పారు.జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో శివ యాదవ్ కట్ట నర్సింగ్‌రావు అనంత కృష్ణ,పాండు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం..

**మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,నవంబర్08(సూర్యరేఖ)**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా ఓయూషేక్ పేట డివిజన్లో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టడం జరిగిందన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేద్దామన్నారు.కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దాం అంటూ ప్రచారం నిర్వహించారన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డిల ఆదేశాల మేరకు షేక్ పేట్ బస్తీలల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీ రాజ్ ఈర్లపల్లి,ఎడ్లకాడి సూర్యం,ఈర్లపల్లి ప్రవీణ్ కొంపల్లి జగదీష్,రాజేష్ యాదవ్ ఆప్కోరాజు సునీల్ శివారెడ్డి ప్రదీప్ చిన్న,ఎడ్ల కాడిగౌతమ్ రాము,రవి,రాజ్ కుమార్,చందు,శాంతి నాయక్ మల్లేశ్వరి పెంటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ కార్యదర్శి నుంచి భారత రత్న వరకు అద్వానీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్08(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఉప ప్రధాన మంత్రి,మాజీ హోంమంత్రి లాల్ కృష్ణ అద్వానీ జీవితం ఆర్ఎస్ఎస్ కార్యదర్శి స్థాయి నుంచి భారత రత్న వరకు లాల్ కృష్ణ అద్వానీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ మాజీ అధ్యక్షులు,సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దోర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆయన పేరు మార్మోగుతోందని లాల్ కృష్ణ అద్వానీ సేవలకుగానూ దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటిస్తున్నట్లు కేంద్రం శనివారం వెల్లడించిందని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలపాటు భారత దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన లాల్ కృష్ణ అద్వానీ వయోభారంతో ప్రస్తుతం ఇంటికే పరిమితమయ్యారని,ఆయన దేశానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని దోర్తుల శ్రీనివాస్ అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అడుగులు



పడటంలో జరిగిన పోరాటంలో అద్వానీ కీలక పాత్ర పోషించారని 90వ దశకంలో రామమందిర ఉద్యమంలో భాగంగా అద్వానీ నేతృత్వంలో 1990లో గుజరాత్లోని సోమనాథ్ నుంచి అయోధ్యలోని రామ జన్మభూమికి బీజేపీ రథయాత్రను ప్రారంభించిందన్నారు.మందిర్ వహీ బనాయేంగే నినాదంతో అద్వానీ రామమందిర ఉద్యమాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లారని దోర్తుల శ్రీనివాస్ కొనియాడారు.

## కల్లూరులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..






**ఖమ్మంజిల్లా/కల్లూరు,నవంబర్08 (సూర్యరేఖ)** కల్లూరు మండలంలోని (రాళ్ల బంజర)లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుగులోత్ రాంబాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ సభ్యులు బానోతు శంకర్, భూక్యా రవీంద్రబాబు భూక్యకృష్ణ, కళ్యాణపు సైదులు గుగులోతుకృష్ణ.వాకధాని వెంకటేశ్వర్లు, నెల్లూరి నాగేశ్వరావు,మరియు గ్రామ కార్యకర్తలు,ప్రజలు పాల్గొని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేవంత్‌కు మోడీ బర్తడే విషెస్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తన పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ప్రధాని తన సందేశంలో ఆకాంక్షించారు.ప్రధానితో పాటు ఇంకా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా సీఎం రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ కూడా రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షిస్తూ విషెస్ తెలిపారు.కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అమ్మవారి దయ, దీవెనలు రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉండాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ఇలా రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు సీఎంకు శుభాకాంక్షలు చెప్పడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# ఆదరాభిమానాలు చూరగొన్న అధికారికి ఆత్మీయ వీడ్కోలు





**మందమర్రి,నవంబర్08(సూర్యరేఖ)** జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా పర్సనల్ మేనేజర్ గా బాధ్యతాయుతంగా,అంకితభావంతో విధులు నిర్వహించి అందరిచే ఆదరాభిమానాలు చూరగొన్న అధికారి బదిలీపై వెళుతున్న ఎస్. శ్యాంసుందర్ ను జిఎం కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. మందమరి ఏరియాలో సుదీర్ఘకాలంగా విశిష్ట సేవలు అందించి మరో దశ ప్రారంభించేందుకు బదిలీపై భూపాలపల్లికి వెళ్తున్న సందర్భంగా శనివారం జిఎం కార్యాలయంలో నిర్వహించిన సన్మానోత్సవ వేడుకలో ఏరియాలోని గనుల సంక్షేమ అధికారులు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని డివై పిఎంలు, సీనియర్ పిఓలు పర్సనల్ ఓఎస్,పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది గౌరవ సూచకంగా ఆదరాభిమానాలతో ఆయనకు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి,పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు.మనం చేసే పనిని బాధ్యతగా చేయాలని సూచించారు. అనంతరం డివై పిఎంలు,సీనియర్ పిఓలు,గనుల సంక్షేమ అధికారులు,పర్సనల్ ఓఎస్,డిపార్ట్మెంట్ సిబ్బంది మాట్లాడుతూ...వారి సేవల మించినకృషి మా అందరికి ఆదర్శం అని,సుదీర్ఘ కాలంగా నిబద్ధతగా, సేవాభావంతో నిస్వార్ధంగా పనిచేసి అందరికి స్ఫూర్తి గొలిపారని,మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ గా ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డివై పిఎం ఆసిఫ్,ఎస్ఆర్ పిఓ సందీప్,కార్తీక్, సత్యనారాయణ శంకర్ వంశీ భార్గవ్ జీస మదర్ సాబ్,సందీప్,సంక్షేమ అధికారి రవళి,పర్సనల్ డిపార్ట్మెంట్ ఓఎస్ రాజలింగు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మా మాగంటి సునీతను గెలిపించుకుంటాం..

## ఠాకూర్ జీవన్ సింగ్





**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే ఆయనకు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమి భయం మొదలైనట్లు తెలుస్తుందని అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలు రెఫరెండం కాదు అని అన్నప్పుడే రేవంత్ రెడ్డి ఓటమిని ఒప్పుకున్నట్టేనని తెలంగాణ ఉద్యమ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్పేట్ డివిజన్ లోని షేక్పేట్ గ్రామం వినోబానగర్ తదితర ప్రాంతాల్లో జీవన్ సింగ్ పార్టీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ సింగ్ మాట్లాడుతూ...కెసిఆర్ నాయకత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని,రాష్ట్రం అభివృద్ధి చెందిందని ప్రజలు చెబుతున్నారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపును ప్రజానీకం కోరుకుంటున్నారని ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు.ఈ కార్యక్రమంలో శివరాత్రి రాములు ముత్యల భాస్కర్ సత్యం దీపక్ రాకేష్, శ్రీకాంత్ నర్సిమ్మ చారీ రమేష్ సోమాచారి దీపక్ పేట్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొల్చారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కొల్చారం,నవంబర్08(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు.అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి పలాలను అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం కేక్ కట్ చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి గోవర్ధన్ గొండ కృష్ణ, వెంకట్ గౌడ్ యేనగండ్ల రమేష్ శివప్పగారి శ్రీశైలం గడ్డమిది నర్సింలు గడ్డమిది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర బావిని పూడ్చి వేయండి



**ఖమ్మం జిల్లా/కల్లూరు,నవంబర్08(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గృహాల మధ్య భావి ఉండటంతో ప్రమాదకరంగా మారింది పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి,మండల పంచాయతీ అధికారిని ఎంపీడీవోను కోరుతున్నారు. 50 గృహాల మధ్య బహిరంగంగా ప్రమాదకరంగా ఉందని డ్రైనేజీ కాలువనీరు బావిలోకి చేరి దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ఇబ్బందికరంగా ఉందని దానిని వెంటనే పూడ్చివేయడం లేదా పెన్సింగ్ తో మూత వేయడం లాంటిది చేయాలని మరల పాడు గ్రామ ఎస్సీ కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.ఎన్నిసార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలియ పరిచిన పట్టించుకోవడంలేదని ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా కార్యదర్శి ఉంటున్నారని ఈ ప్రాంతంలో నిత్యం పెద్దలు చిన్నపిల్లలు తిరుగుతూ ఉంటారని,తగు జాగ్రత్తలతో దీనిపై వెంటనే గ్రామ,మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలుపుతున్నారు.ఈ విషయమై ఎంపీడీవో చంద్రశేఖర్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి ద్వారా వివరాలు తీసుకొని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జనసేన పార్టీ పట్టుదలతో ఆర్టీసీ బస్సు పునఃరుద్ధరన..

**జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు మాయ రమేష్**



**మందమర్రి,నవంబర్08(సూర్యరేఖ)** మందమర్రి మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ నుండి హైదరాబాద్ కు వెళ్లే టిజిఎస్ ఆర్టీసీ బస్సు శుక్రవారం నుంచి పునఃరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇది జనసేన పార్టీ సాధించిన విజయమని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు మాయ రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొన్ని ఏళ్లుగా నడిచిన ఈ బస్సు రెండేళ్ల క్రితం రద్దు చేశారని,దీంతో మందమర్రి పట్టణంతో పాటు చుట్టు పక్క పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల నడుమ హైదరాబాదుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులపై సీట్లు దొరకక ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగించేవారని,ఈ క్రమంలో ప్రయాణికుల కష్టాలు తొలగించాలని పలుమార్లు స్వయంగా ఆర్టీసీ మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లానని,దీంతో నా ప్రయత్నం ఫలించి హైదరాబాదుకు వెళ్లే బస్సు రాకపోకలు పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు సహకరించిన టిజిఎస్ ఆర్టీసీ మంచిర్యాల డిపో మేనేజర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి రోజు రాత్రి గంటలకు 10.45కు బయలు దేరుతుందని ఈ అవకాశాన్ని పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆసియా కప్ వివాదం ముగిసినట్టే..! పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసిన ఐసీసీ..!



భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు. నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది. సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి. ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**రామగుండం :** గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి, లీడర్ మహంకాళి స్వామి హాజరై జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 గ్యాస్ కలెక్షన్స్ సన్న బియ్యం 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేస్తూ మరియు రైతు భరోసా లాంటి సంక్షేమాలను దిగ్విజయంగా అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారు అంతేకాకుండా బీసీలకు న్యాయం చేయాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ సాధించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలవడం జరిగింది సంక్షేమ సారధిగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి రేవంత్ రెడ్డి పక్షాన రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దిటి బాలరాజు, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, పెద్దల్లి ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, సింహాచలం, ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు, ఉల్లంగుల రమేష్, చుక్కల శ్రీనివాస్, ధోలికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, దాసరి విజయ్, చెరుకు బుచ్చిరెడ్డి, గజాబింకర్ బాబు, శివ, గుడికందుల రవి, శ్రీనివాస్ రెడ్డి శోభ స్వప్న హవీద్ రమేష్ గడ్డం శ్రీనివాస్ దశరథం, భూషణ్ గౌడ్, తదిత రులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆద్వర్యంలో ధర్నా




**మందమర్రి,నవంబర్08(సూర్యరేఖ)**కార్మికుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.సింగరేణి వ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్ కు అందజేశారు.ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ సెక్రటరీ అక్బర్ అలీ,బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, లు మాట్లాడుతూ...కార్మికుల సొంతింటి కళ సాకారం అమలు చేయాలని,పెర్క్ పై విధిస్తున్న ట్యాక్సును కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి యాజమాన్యం భరించాలని,వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పాత పద్ధతిలో ఇన్వాలిడేషన్ చేయాలని మెడికల్ ఫిట్ అయి ఉద్యోగం కొరకు ఎదురుచూస్తున్న డిపెండెంట్ లకు నియామక పత్రాలు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు.అలాగే సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చేయాలనే నిబంధన సర్క్యులర్లను వెంటనే ఉపసంహరించాలని, 16 మస్టర్ల కౌన్సిలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరించని పక్షంలో గుర్తింపు కార్మిక సంఘంగా సమ్మె నోటీస్ ఇస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్,సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, మందమర్రి బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, బెల్లంపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి గౌడ్,పి. బాణయ్య,టేకుమట్ల తిరుపతి ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,ఎగ్గేటి రాజేశ్వర్ రావు ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, ప్రభాకర్ శర్మ మినుగు లక్ష్మీనారాయణ గొల్ల శ్రీనివాస్,మర్రి కుమార్ కలువల శ్రీనివాస్ యాదవ్ రాజేందర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్యారమ్స్‌లో సిల్వర్ మెడల్ ను సాధించిన సదానందం చెల్లి





**రాజేంద్రనగర్,నవంబర్08(సూర్యరేఖ):** అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అడ్డేది కాదని రాజేంద్ర నగర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లో టెక్నికల్ ఆఫీసర్ సదానందం చెల్లి నిరూపించారు.లక్నోలోని ఇండియన్ షుగర్ కేన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఎస్ఆర్ఐ) లో ఈ నెల 4 వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లో టెక్నికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న సదానందం చెల్లి క్యారమ్స్ లో సిల్వర్ మెడల్ సాధించారు.దేశ వ్యాప్తంగా ఐసీఏఆర్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదానందం చెల్లి మాట్లాడుతూ..ఇలాంటి క్రీడల్లో పాల్గొనడం ప్రతిభ కనబరచడం తనకెంతో ఆనందాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.మరిన్ని పోటీల్లో పాల్గొని తన వంతుగా గెలుపొందడానికి కృషి చేస్తానని వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఉద్యోగులు,ఐఐఆర్ఆర్ పేరును ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో నిలబెట్టారని ప్రశంసించారు.

# కార్మిక సంఘాల పట్ల'గుర్రుగా ఉన్న కార్మికుల' నుంచి వ్యతిరేకత తప్పదు

సిఐటియు నాయకులు




**మందమర్రి,నవంబర్08 (సూర్య రేఖ)** గుర్తింపు కార్మిక సంఘం తమ మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లన్నీ పరిష్కరించాలని లేదంటే కార్మిక సంఘాల పట్ల గుర్రుగా ఉన్న కార్మికుల నుంచి వ్యతిరేకత తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి అన్నారు. ఏరియాలోని ఆర్కెపి సిహెచ్పిలో శనివారం నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే స్ట్రక్చర్ సమావేశాల్లో గుర్తింపు కార్మిక సంఘం కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. చైర్మన్‌తో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సమస్యలు పరిష్కరించా ల్సిపోయి బహిష్కరించడం సరైనది కాదన్నారు.ఈ నెలలో డైరెక్టర్(పా)తో జరుగనున్న స్ట్రక్చర్ సమావే శంలో 150/190 మస్టర్లు చేయని వారికి చార్జిషీట్, 16/20 మాస్టర్లు చేయని వారికి కౌన్సిలింగ్ పెట్టే విధానంపై ఇచ్చిన సర్కులర్ రద్దు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.గత సంవత్సరం డైరెక్టర్ (పా)తో నవంబర్ లో జరిగిన సమావేశంలో అంగీకరించిన క్యాడర్ స్కీముల కమిటీ నిర్ణయాన్ని తెలియజేయాలని ప్రతినెల మెడికల్ బోర్డు నిర్వహించాలని,కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ విధానాన్ని సవరించేలా యాజమాన్యాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించి రెండు సంవత్సరాల కాల పరిమితి వచ్చే నెలతో పూర్తవుతుందని,ఇప్పటికైనా తమ మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లన్నీ పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికుల నుండి వ్యతిరేకత తప్పదన్నారు. గుర్తింపు సంఘం ఇకనైనా యాజమాన్యానికి అనుకూలంగా ఉంటూ కార్మిక సమస్యలు గాలికి వదిలేసి కేవలం ఓడిన సంఘాలను విమర్శించడం వలన ఒరిగేది ఏం లేదని,సమస్యలు పరిష్కరించనప్పుడు ప్రతి పక్షంగా చేసే విమర్శలు గెలిచిన వారు ఎదుర్కోక తప్పదని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్ లేని కార్మికులకు ఇప్పటివరకు ఇంటి కిరాయి ఇప్పించలేదని,20 లక్షల వడ్డీ లేని రుణం ఊసే లేదని,యాక్టింగ్ ప్రమోషన్లు లేవని రిఫరల్ విధానం సరిగా లేదని,క్యాంటీన్లో నాణ్యమైన టిఫిన్ అందుబాటులోకి తేవడం లాంటి విషయాల పైన ఒప్పందాలు చేసుకొని కార్మికులకు తీపి కబురు అందించాలన్నారు.ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ లో నూతనంగా చేరిన జోగేష్ ను ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి కండువా కప్పి ఆహ్వానించగా కొత్తగా సిహెచ్పి ఇన్చార్జిగా అయిందాల శ్రీనివాస్,పిట్ సెక్రటరీగా గుజ్జ సతీష్‌లను కార్మికుల సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్మిక నాయకులు మాట్లాడుతూ.. కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పోరాడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,చింతం రుక్మయ్య లింగాల రమేష్, సత్యనారాయణ, సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మామపై అల్లుడి నిప్పు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి కోసం ఓ అల్లుడు ఘోరానికి పాల్పడ్డాడు. పిల్లనిచ్చిన మామపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘోరానికి బాధితుడి కూతురు కూడా సహకరించడం గమనార్హం. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని యాలాల మండలంలోని బెన్నూరు గ్రామానికి చెందిన కమ్మరి కృష్ణ కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. కష్టపడి రెండెకరాల పొలం సంపాదించుకోవడంతో పాటు బెన్నూరులో ఇల్లుకట్టుకున్నాడు. కుమార్తె అనితను గుల్బర్గా జిల్లాలోని చిత్తాపూర్ కు చెందిన అర్జున్ పవార్ కు ఇచ్చి వివాహం చేశాడు. ఈ క్రమంలో మామ కృష్ణ ఆస్తిపై కన్నేసిన అర్జున్.. కొంతకాలంగా ఆస్తి తనకు రాసివ్వాలని గొడవపడుతున్నాడు.ఇదే విషయమై మరోసారి కృష్ణతో గొడవపడ్డ అర్జున్.. తీవ్ర ఆగ్రహానికి గురై మామపై పెట్రోల్ కుమ్మరించి నిప్పంటించాడు. అక్కడే ఉన్న అనిత ఈ దారుణాన్ని ఆపే ప్రయత్నం చేయలేదు. పైపెచ్చు కన్నతండ్రిని చంపడానికి భర్తకు సహకరించింది. ఒంటికి నిప్పంటుకోవడంతో కృష్ణ కేకలు వేయగా చుట్టుపక్కల వాళ్లు వచ్చి మంటలు ఆర్పారు. చికిత్స కోసం తాండూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. జరిగిన దారుణంపై కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అర్జున్, అనితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లక్ష దాటిన సాఫ్ట్‌వేర్ కొలువుల తొలగింపులు




అమెజాన్, ఇంటెల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, యాక్సెంచర్ వంటి సంస్థలు వేలాది ఉద్యోగా లకు మంగళం పాడుతున్నాయి. అమెజాన్ తన చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఆపరేషన్స్, హెచ్ఆర్, విభాగాల్లోని 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలు సహా మొత్తం 30 వేల మందిని తొలగిస్తోంది. కంపెనీని 'ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లా' నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నామని సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. చిప్‌మేకర్ ఇంటెల్ కూడా 24 వేల ఉద్యోగాలను అంటే మొత్తం సిబ్బందిలో 22 శాతం తగ్గించనుంది. పీసీలకు డిమాండ్ తగ్గడంతో ఎన్విడియా, ఏఎండీ వంటి పోటీదారులతో ఇంటెల్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. భారత ఐటీ దిగ్గజం టీసీఎస్ సైతం తన చరిత్రలోనే అత్యంత భారీ ఉద్యోగాల కోతను ప్రకటించింది. సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికంలో 19,755 మందిని తొలగించింది. దీంతో కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2022 తర్వాత మొదటిసారిగా 6 లక్షల దిగువకు చేరింది. ఏఐ ఆధారిత ఆటోమేషన్‌పై దృష్టి సారించడమే దీనికి కారణం. యాక్సెంచర్, మైక్రోసాఫ్ట్ కూడా వేలాది మందిని తొలగించాయి. ఏఐ, క్లౌడ్ సేవలపై పెట్టుబడులను పెంచేందుకు మైక్రోసాఫ్ట్ 9 వేల మందిని, కస్టమర్ సేవలను ఏఐ ఆటోమేట్ చేస్తుండటంతో సేల్స్‌ఫోర్స్ 4 వేల మందిని తొలగించాయి. సిస్కో, గూగుల్, మెటా, ఒరాకిల్ కూడా ఏఐని కేంద్రంగా చేసుకుని పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగులను తగ్గించాయి. ఈ లేఆఫ్స్ ట్రెండ్ కేవలం టెక్ కంపెనీలకే పరిమితం కాలేదు. కంపెనీలు ఏఐ టూల్స్‌పై బిలియన్ల కొద్దీ డాలర్లు పెట్టుబడి పెడుతుండగా, మరోవైపు సంప్రదాయ ఉద్యోగాలను తగ్గించుకోవాల్సి వస్తుండటం టెక్ రంగంలో కొత్త సవాలుగా మారింది.

## నవ లిమిటెడ్‌కు రూ.177.5 కోట్ల లాభం




నవ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.989.7 కోట్ల ఆదాయం, రూ.177.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాటాదార్లకు కంపెనీ యాజమాన్యం 300 శాతం (రూ.3) మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ సొంత అవసరాల కోసం ఒడిశాలో ఉన్న 60 మెగావాట్ల విద్యుత్తు కేంద్రం (క్యాప్టివ్ పవర్ ప్లాంట్), ఈ నెల 1వ తేదీ నుంచి స్వతంత్ర విద్యుత్తు కేంద్రం (ఐపీపీ) గా మారినట్లు, దీనివల్ల ఆదాయం పెరిగే అవకాశం ఏర్పడినట్లు కంపెనీ వివరించింది. జాంబియాలో కంపెనీకి చెందిన అనుబంధ సంస్థ, ఎంఈఎల్ (మాంబా ఎనర్జీ లిమిటెడ్) నుంచి ఈ రెండో త్రైమాసికంలో 30 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.260 కోట్లు) లభించినట్లు పేర్కొంది. దీంతో పెండింగ్ బకాయిలు 55.5 మిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. జాంబియాలో చేపట్టిన అవకాడో ప్లాంటేషన్ నుంచి ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో ఆదాయాలు కనిపిస్తాయని కంపెనీ తెలియజేసింది.

## మరోసారి రిస్కీ షాట్.. రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన పంత్!

టీమిండియా టెస్టు స్పెషలిస్ట్ రిషభ్ పంత్ దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందే మరోసారి గాయపడ్డాడు. పాదం గాయం నుంచి కోలుకుని భారత ఏ జట్టు కెప్టెన్‌గా ఎంపికైన పంత్.. రెండో అనధికారిక టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రిస్కీ షాట్లతో మూల్యం చెల్లించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఏ పేసర్లను ఎదుర్కొనే క్రమంలో పలుమార్లు బంతి తగిలించుకున్నాడీ హిట్టర్. సఫారీ పేసర్ సెపో మొరెకీ ఓవర్లో మూడుసార్లు పంత్ శరీరం, హెల్మెట్‌కు బంతి బలంగా తగిలడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది.

మొదటి అనధికారికి టెస్టులో మెరుపు అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న పంత్.. రెండో మ్యాచ్‌లోనూ దంచేయాలనుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ కేఎల్ రాహుల్(27) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన పంత్ తనదైన స్టయిల్లో దూకుడుగా ఆడాడు. తొలి మూడు బంతులను 4, 4 ,6 గా మలిచిన పంత్‌ను కట్టడి చేసేందుకు సఫారీ పేసర్లు షార్ట్ పిచ్ బంతులు సంధించారు. దాంతో.. పంత్ కాస్త నెమ్మదించాడు. అయితే.. సెపో మొరెకీ వేసిన 34వ ఓవర్లో బంతి మూడు సార్లు శరీరం, హెల్మెట్‌కు తగలడంతో నొప్పిని భరిస్తూనే పంత్ ఆట కొనసాగించాడు. కానీ, అతడు మరోసారి తీవ్రంగా గాయపడకుండా చూడాలనే ఉద్దేశంతో కోచ్ హ్రిశికేశ్ కనికర్, ఫిజియోలు వెనక్కి పిలిచారు. దాంతో.. రిటైర్డ్ హర్ట్‌గా పంత్ మైదానం వీడాడు. అప్పటికి ఈ డాషింగ్ బ్యాటర్ 22 బంతుల్లో 17 పరుగులు చేశాడు.

**సిక్సర్‌తో హాఫ్ సెంచరీ**

డ్రెస్సింగ్ రూమ్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న పంత్.. రాహుల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చాడు. సెంచరీ వీరుడు ధ్రువ్ జురెల్ (127 నాటౌట్)తో కలిసి ఆధిక్యాన్ని నాలుగొందలు దాటించాడు. సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. సిమండ్స్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయాడు. కానీ, టైమింగ్ కుదరక వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే భారత ఏ జట్టు 382-7 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జురెల్ అజేయ శతకం.. పంత్ మెరుపు అర్ధ శతకంతో ప్రత్యర్థి ముందు 417 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా. తొలి ఇన్నింగ్స్‌లో 119 కేఅ ఆరు వికెట్లు పడిన వేళ వీరోచిత శతకం(132 నాటౌట్)తో జట్టును ఆదుకున్న జురెల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో చెలరేగి భారీ ఆధిక్యాన్ని అందించాడు.

# తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి





**తెలంగాణ పునర్నిర్మాణంలో సీఎం రేవంత్ కీలకపాత్ర..**
**ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు..**
**పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,నవంబర్08(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ ఆధ్వర్యంలో శాసనసభ్యులు టీ.ప్రకాష్ గౌడ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...సీఎంగా రేవంత్ రెడ్డి నియమితులు అయ్యాక రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తున్నట్లు వివరించారు. ప్రజాసేవలో నిరంతరం తలమునకలై ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ..ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ మరెన్నో సంక్షేమ ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ,టి.ప్రేమ్ గౌడ్ సరికొండ వెంకటేష్, పడమడి శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మసున వెంకటేష్,గట్టయ్య,బొల్లా వెంకటేష్ ఓం ప్రకాష్,కొండల్ కాశిగారి యాదగిరి లక్ష్మారెడ్డి సుధాకర్ అనిల్ కృష్ణ సాయిరెడ్డి,పూల వెంకటేష్ ఉదయ్ ఎల్లప్ప జగదీష్ స్వామి గౌడ్,బండారి యాదగిరి నరసింహయాదవ్ రవీందర్ ముదిరాజ్,రాజిరెడ్డి,శ్రీశైలం,మతిన్,శాకత్,హర్షద్, శరణమ్మ,వజ్రమ్మ,శాంత,పుష్పమ్మ,సుగుణ,గంగ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తోకల శ్రీనివాస్ రెడ్డికి తగదు

**రాజకీయాన్ని మీ నాయనకు నేర్పించేదే ఇంద్రారెడ్డి కుటుంబం..**
**బీజాపూర్ హైవేపై సబితా ఇంద్రారెడ్డి గతంలోనే చర్చించారు..**
**తోకల శ్రీనివాస్ రెడ్డి స్థాయి తెలుసుకొని మాట్లాడాలి..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**




**రాజేంద్రనగర్,నవంబర్08(సూర్యరేఖ)** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డిలపై రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు బాధకరమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.తోకల శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గు చేటని,ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఇంద్రారెడ్డి కుటుంబం పై వ్యాఖ్యలు చేసే ముందు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆయన తండ్రిని అడగాలని,ఆయన తండ్రి రాజకీయం నేర్చుకున్నదే ఇంద్రారెడ్డి కుటుంబం వద్ద అని వ్యాఖ్యానించారు.ఇటీవల తోకల శ్రీనివాస్ రెడ్డి వారిపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మైలార్ దేవ్ పల్లి డివిజన్ గతంలో బీసీ స్థానంగా ఉంటే ఆ స్థానం కేటీఆర్ పుణ్యామాని జనరల్ గా మార్చి రాజకీయంగా తోకల శ్రీనివాస్ రెడ్డికి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు.కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు కేటీఆర్ అని వివరించారు.రాజకీయ భిక్ష పెట్టిన పార్టీపై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.సబితా ఇంద్రారెడ్డి గురించి మాట్లాడే సమయంలో ఆమె వయస్సుకు మర్యాద ఇచ్చి వ్యాఖ్యలు చేయాలని హితువు పలికారు.బీజాపూర్ హైవే గురించి ఆమె అసెంబ్లీలో గతంలోనే మాట్లాడారని,ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చిన నువ్వు సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు.ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కనీసం ప్రజల సమస్యల పరిష్కారానికి కనీసం తోకల శ్రీనివాస్ రెడ్డికే అపాయింట్ మెంట్ దొరకదని తెలిపారు. కార్పొరేటర్‌గా పది సంవత్సరాలుగా పని చేస్తున్నప్పటికీ స్థానికంగా నెలకొన్న సమస్యలపైనే అవగాహన లేదని,అలాంటి మాజీ మంత్రిని విమర్శించడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణ ఉన్న ఇంద్రారెడ్డి కుటుంబాన్ని విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రియాజ్ ది లాకప్ డెత్

**నిజామాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తు న్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా



ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు.రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక:
## బ్రాహ్మణ సంఘాలు కాంగ్రెస్కు మద్దతు

**ఆల్ ఇండియా ప్రైవేట్ బ్రాహ్మణ ఫెడరేషన్ శ్రీనివాస్**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఆల్ ఇండియా ప్రైవేట్ బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రతినిధులు ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి అధికారిక మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలు, సామాజిక న్యాయం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఫెడరేషన్ సెక్రటరీ తులసి శ్రీనివాస్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్లాలంటే, బ్రాహ్మణుల ఐక్యత, సంఖ్య రాజకీయంగా ప్రతిఫలించాలంటే ఈసారి 'హస్తం' గుర్తుకే ఓటు వేయాలి. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలోపేతం చేయాలి," అని పేర్కొన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన ఆయన, బ్రాహ్మణులకు భవనం నిర్మించినా, అది నిజంగా బ్రాహ్మణులకు వినియోగం కానీయకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు బ్రాహ్మణులను కూడా సమానంగా ఆదుకుంటోంది," అని అన్నారు. ఉపఎన్నిక సిట్టింగ్ ఎమ్మెల్యే ఆకస్మిక మరణం వల్ల జరుగుతుందని గుర్తు చేసిన ఫెడరేషన్ నేతలు, ఇంకా మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగనున్న నేపథ్యంలో బ్రాహ్మణులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, అవకాశాలు సిద్ధమవుతాయని అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజలు, ముఖ్యంగా బ్రాహ్మణ సోదరులు ? 11వ తేదీన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు ఓటేసి గెలిపించాలని అన్నారు.

## 79ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి ంచండి.

**దూరాక్రమనకు గురైతే స్వాధీనపరుచుకోవాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద సర్వే నెంబర్ 136లో ప్రభుత్వ భూమి దురాక్రమనకు గురైనట్లు వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి తగు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణము కొత్త బస్ స్టాండ్ వద్ద సర్వే నెంబర్ 138 తో పాటుగా, ఇతర సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి దురాక్రమనకు గురైనట్లు అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ స్థలంలో ప్రస్తుతం అనేక రకాలు వ్యాపారాలు, పెట్రోల్ బంక్, బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత స్థలం విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విచారణ జరిపించి, ఇందులో ప్రభుత్వ భూమి దూరాక్రమనకు గురైనట్లయితే, వెంటనే స్వాదీనపరుచుకునే చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు రాసిన లేఖలో సూచించారు. కాగా 100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అయిన విషయాన్ని ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాయడం జగిత్యాలలో రసవత్తర రాజకీయానికి తెరలేపింది

## ఐలయ్య కుటుంబానికి
## టీచర్లు, ఎస్టీయూ సంఘ చేయూత

**ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతి**



**జగిత్యాల :** పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించడం జరిగింది . ఈ సందర్భంగా నిరుపేద నేపథ్యం ఉన్న ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం తమవంతు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.మండల ఉపాధ్యాయులు రూపాయలు 70 వేయిల రూపాయలు, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు 50 వేలు, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్షా రూపాయలు, తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు) సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా ( పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్,పెగడపెల్లి , ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందే కిరణ్ కుమార్, గాలెటీ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ప్రవీణ్, ఉన్నారు. మరణించిన ఉపాధ్యాయుడు ఐలయ్య కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు..

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర
## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల :** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# అరటిపండు ఏ టైంలో తింటే లాభం?




అరటి పండంటే.. చిన్నల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఇష్టపడే పండు. ఇవి రుచితో పాటు అధిక పోషకాలను కలిగి ఉండడంతో చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడుతారు. ఇవి సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని సీజన్‌లలో అందుబాటులో ఉంటాయి. అందుకే చాలా మంది వాటిని బ్రేక్‌ఫాస్ట్‌గా ఖాళీ కడుపుతోతింటారు. కానీ అరటిపండ్లను ఏ సమయంలో తినడం మంచిది.. ఎప్పుడు తింటే ఎలాంటి ప్రయోజనాలు, అనార్థాలు ఉంటాయో మీకు తెలుసా? అరటిపండ్లు ఖాళీ కడుపుతో తినడం గురించి ప్రతి ఒక్కరికీ భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి. కొంతమందికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది, మరికొందరికి ఇది సమస్యలను కలిగిస్తుందంటారు. అయితే అరటిపండు శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నప్పకీ కానీ ఖాళీ కడుపుతో తినే ముందు మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి, ముఖ్యంగా డయాబెటీస్, జీర్ణవ్యవస్థ సమస్యలతో బాధపడేవారు వైద్యుడిని సంప్రదించకుండా ఖాళీ కడుపుతో తినకూడదు. అరటిపండ్లు పోషకాలను, శక్తిని అందిస్తాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అలాగే గుండె ఆరోగ్యానికి మంచివి. అయితే, కొంతమందికి, ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినడం వల్ల ఆమ్లత్వం, గ్యాస్ లేదా రక్తంలో చక్కెర పెరగడం వంటి సమస్యలు వస్తాయి. ఆమ్లత్వం, మైగ్రేన్లు లేదా కడుపు సమస్యలు ఉన్నవారు ఉదయం ఖాళీ కడుపుతో వాటిని తినకూడదు, ముఖ్యంగా వారు వైద్యుడిని సంప్రదించే వరకు. అరటిపండ్లు తినడం వల్ల చాలా శక్తి లభిస్తుంది, కాబట్టి మీరు వాటిని అల్పాహారంగా తినాలనుకుంటే, వాటిని ఓట్ మీల్, పెరుగు లేదా ఎండిన పండ్లతో కలిపి తినవచ్చు. మీరు వ్యాయామం చేస్తుంటే, అరటిపండ్లు తినడం అరగంట తర్వాత లేదా మీ వ్యాయామం తర్వాత వెంటనే ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు భోజనం తర్వాత లేదా సాయంత్రం స్నాక్‌గా కూడా తినవచ్చు. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లు చల్లదనాన్ని కలిగి ఉంటాయి, కాబట్టి రాత్రిపూట వాటిని తినడం మంచిది.

# ఈ నలుగురు వీటి జోలికి అస్సలు వెళ్లకండి



మెంతులతో పాటు మెంతు నీరు కూడా మనకు అనేక రకాలుగా మనకు మేలు చేస్తుంది. ఈ నీటిని ఉదయంపూట ఆరోగ్యకరమైన పానీయంగా భావిస్తారు. కానీ ఇది అందరికీ ప్రయోజనకరం కాదని మీకు తెలుసా? కొంతమందికి వీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. మెంతులు ఆరోగ్యానికి ఒక వరం. వీటిని శతాబ్దాలుగా ఇంటి చిట్కాలలో ఉపయోగిస్తున్నారు. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అందుకే చాలా మంది దీనిని తమ దినచర్యలో భాగంగా చేసుకున్నారు. కానీ మెంతి నీరు అందరికీ ప్రయోజనకరం కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది కొన్ని వ్యాధులతో బాధపడేవారికి హానికరం కావచ్చుని చెబుతున్నారు. అది తెలుసుకోకుండా వారు మొంతు నీరు తాగడం ప్రారంభిస్తే, అది మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి, కానీ ఎవరికైనా ఇప్పటికే రక్తంలో తక్కువ చక్కెర స్థాయిలను కలిగి ఉన్నా.. లేదా డయాబెటిస్ మందులు తీసుకుంటుంటే, మెంతి నీరు తాగడం వెంటనే ఆపేయండి. ఎందుకంటే ఈ నీరు తాగడం వల్ల వారి రక్తంలో చక్కెర మరింత తగ్గుతుంది. దీనివల్ల తలతిరగడం, బలహీనత లేదా మూర్ఛపోవడం జరుగుతుంది. అందువల్ల, డయాబెటిక్ రోగులు వైద్యుడిని సంప్రదించకుండా దీనిని తాగకూడదు. గర్భిణీ స్త్రీలు: గర్భధారణ ప్రారంభ లేదా మధ్య నెలల్లో మెంతి నీరు తాగడం ప్రమాదకరం. మెంతి నీటిని ఎక్కువగా తాగడం వల్ల అకాల ప్రసవం లేదా గర్భస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది. ఇది గ్యాస్, వికారం లేదా కడుపు నొప్పికి కూడా కారణమవుతుంది. అందువల్ల, గర్భిణీ స్త్రీలు దీనిని తాగకుండా ఉండాలి. థైరాయిడ్ రోగులు: కొన్ని అధ్యయనాల ప్రకారం, మెంతులలోని సమ్మేళనాలు థైరాయిడ్ హార్మోన్ పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. ఇది థైరాయిడ్ పనితీరుకు అవసరమైన అయోడిన్, శోషణను కూడా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు మెంతి నీటిని త్రాగే ముందు వైద్యుడిని సంప్రదించాలి. కడుపు సమస్యలు ఉన్న వ్యక్తులు: మెంతుల్లో ఫైబర్, సాపోనిన్లు అధికంగా ఉంటాయి. ఇది కొంతమందిలో గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు లేదా తిమ్మిరికి కారణమవుతుంది, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తీసుకుంటే. మీకు ఎఇా (ఇరిటబుల్ బవెల్ సింట్రోమ్), ఆమ్లత్వం లేదా జీర్ణ సమస్యలు ఉంటే, మెంతి నీటిని నివారించండి లేదా చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి.

# కివీ పండుతో జాగ్రత్త..!



కివీ.. దీని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల కారణంగా ఇటీవల బాగా ప్రాచుర్యం పొందింది. విటమిన్-సి తో పాటు అనేక పోషకాలు దీనిలో పుష్కలంగా ఉన్నాయి. కానీ, ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ఉంది... అదేంటంటే.. ఆరోగ్యానికి మంచిదని అతిగా తిన్నారంటే..అంతే సంగతి అంటున్నారు నిపుణులు. అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లుగా ఆరోగ్యకరమైనది కూడా విషంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోతాదుకు మించి తింటే కివీ ప్రయోజనాల కంటే దుష్ప్రభావాలే ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.కివీ పండును ఎక్కువగా తినడం వల్ల నోరు, జీర్ణవ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతాయి. కివీ పండులో ఉండే ఎంజైములు కొందరిలో నోరు, పెదవులు లేదా గొంతులో చికాకు లేదా మంట కలిగించవచ్చు. కివీలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, అధికంగా తింటే పొట్టలో గ్యాస్, ఉబ్బరం లేదా విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే వారానికి ఒకటి లేదా రెండు కివీ పండ్లకు మించి తినకూడదు. ముఖ్యంగా, పరగడుపున కివీ పండును అస్సలు తినకూడదు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మందులు వాడుతున్న వారు కివీ పండు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కివీ పండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. గుండె సంబంధిత సమస్యలు లేదా అధిక రక్తపోటు కోసం మందులు తీసుకునేవారు ఎక్కువగా కివీ తింటే, వారి రక్తంలో పొటాషియం స్థాయి పెరిగి సమస్యలు తలెత్తవచ్చు. అలాగే, రక్తాన్ని పలుచబడే మందులు తీసుకునే వారు కూడా కివీ పండు తినే ముందు తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి. కివీలో రక్తం గడ్డకట్టకుండా చేసే గుణం ఉంటుంది, కాబట్టి మందులతో కలిపి తింటే సమస్యలు తీవ్రమవుతాయి. కివీ తొక్కపై ఉండే చిన్న వెంట్రుకల లాంటి సూక్ష్మమైన నారలు కూడా కొందరికి చర్మంపై దద్దుర్లు వచ్చేలా చేస్తాయి. కివీ పండుతో అలర్జీ ఉన్నవారు తొక్కను తాకినా, తిన్నా చర్మంపై చికాకు లేదా ఎరుపు రంగు దద్దుర్లు కనిపించవచ్చు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆ ప్రాంతాన్ని శుభ్రంగా కడగాలి. కివీ ఎంత ఆరోగ్యకరమైనదైనా, దానిని మితంగా తీసుకోవడం మాత్రమే ముఖ్యమని గుర్తుంచుకోవాలి. కివీ పండు తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# చర్మం నిగనిగలాడాలంటే..



ఆరోగ్యానికి సంజీవనిలా పనిచేసే కరివేపాకు ఆకులను జ్యూస్‌గా చేసుకుని ఖాళీ కడుపుతో తాగితే శరీరంలో ఎన్నో మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. ఉదయాన్నే కరివేపాకు రసం తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి కొన్ని ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి వరం లాంటింది. కరివేపాకు జ్యూస్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో.. కరివేపాకు జ్యూస్ తాగితే శరీరంలో ఎన్నో మార్పులు జరుగుతాయని అంటున్నారు. 10 కరివేపాకు ఆకులను గోరు వెచ్చని నీటిలో వేసి గ్రైండ్ చేసి.. ఉదయాన్నే తాగాలి. దీని వల్ల బరువు సులభంగా తగ్గుతారు. ఈ జ్యూస్.. జుట్టు, చర్మానికి సైతం మంచిది. ఈ రసం తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపులో మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో కరివేపాకు జ్యూస్ తీసుకోవటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.కరివేపాకు జ్యూస్ తీసుకోవడం వల్ల లివర్ డీటాక్స్ అవుతుంది. లివర్ సమస్యలతో బాధపడేవారికి ఇది చాలా మంచిది. రెగ్యులర్‌గా తీసుకుంటే లివర్ సమస్యలు రాకుండా ఉంటాయి. కరివేపాకులో ఎక్కువగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మన బాడీలోని ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గిస్తాయి. దీని వల్ల మంట, వాపు వంటి సమస్యలు ఉండవు. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి స్థిరంగా ఉంటాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఐరన్ లోపాన్ని తగ్గించడంలో కరివేపాకులో క్రియాశీలకంగా పని చేస్తుంది. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. ఐరన్ లోపం మహిళ్లలో అధికం. వీరికి ఇది చాలా ఉపయోగకరం. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఈ ఆకులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పోషకాలు.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది.

# త్రిఫల చూర్ణం పాలతో తీసుకుంటే..




త్రిఫల పొడి అనేది శక్తివంతమైన ఆయుర్వేద సూత్రీకరణ. ఇది మీ మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ఆరోగ్యకరమైన జుట్టు, చర్మాన్ని కూడా కాపాడుతుంది. అయితే, దీన్ని సరిగ్గా ఎలా తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆయుర్వేదం వివిధ వ్యాధులకు ఆహార నియమాలు, మూలికా నివారణలను వివరిస్తుంది. వేద కాలం నుండి ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం వాటిని ఉపయోగిస్తున్నారు. అందులో ఒకటి త్రిఫల చూర్ణం.. అంటే మూడు పండ్లతో చేసిన మిశ్రమం. ఇందులో ఉసిరికాయ, కరక్కాయ, తానికాయల మిశ్రమం ఉంటుంది. ఆయుర్వేదంలో త్రిఫల చూర్ణానికి చాలా ప్రత్యేకత ఉంది. త్రిగుణాలుగా పిలువబడే వాత, పిత్త, కఫ దోషాలను బ్యాలెన్స్ గా ఉంచడంలో త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. కానీ, దానిని సరిగ్గా తీసుకోవడం చాలా ముఖ్యం. పాలతో అనేక మూలికలను తీసుకోవడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. త్రిఫల పొడి అనేక మొక్కల లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలకు కూడా మూలం. మీరు ఉదయం ఖాళీ కడుపుతో లేదా రాత్రి పడుకునే ముందు దీనిని తీసుకోవచ్చు. త్రిఫలను రెండు విధాలుగా తీసుకోవచ్చు. పాలు, నీటితో. కాబట్టి, దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

ఉసిరికాయ: త్రిఫలలో ఎక్కువ మొత్తంలో ఉసిరికాయ ఉంటుంది. ఉసిరికాయలో ఫినాల్స్, టానిన్లు, ఫైలెంబెలిక్ ఆమ్లం, రుటిన్, కర్కుమినాయిడ్స్, ఎంబ్లికాల్ వంటి అనేక శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. అదనంగా ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందుకే త్రిఫల జుట్టుకు, చర్మ కణాలను రిపేర్ చేయడంలోనూ సహాయపడుతుంది. త్రిఫల తీసుకోవడం వల్ల వెంట్రుకలు దృఢంగా మారడంతో పాటు చర్మం మెరిసిపోతుంది. ఆయుర్వేద వైద్యుల అభిప్రాయం ప్రకారం, త్రిఫల కంటికి కూడా మేలు చేస్తుంది.

కరక్కాయ: కరక్కాయలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరాన్ని చల్లబరచడంతో పాటు కఫం లాంటి సమస్యల్ని దూరం చేస్తాయి. అజీర్తి, కడుపు ఉబ్బరం లాంటి సమస్యలకీ ఇది మంచి ఔషధంగా పని చేస్తుంది. కరక్కాయలోని గుణాలు రక్తంలో చక్కెర స్థాయిలను, ఇన్సులిన్ నిరోధకతను నిర్వహించడానికి సహాయపడతాయి, అలాగే శరీర బరువుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి.

తానికాయ: కఫ దోషం వలన కలిగే అనారోగ్యాలకు మాత్రం తానికాయలు బాగా పనిచేస్తాయి. జీర్ణవ్యవస్థ, శ్వాస వ్యవస్థ, మూత్ర వ్యవస్థలలో ఏర్పడే అనారోగ్య సమస్యలను తానికాయులు నయం చేస్తాయి. ఇందులో టెర్పైన్స్, పాలీఫెనాల్స్, ఆంథోసైనిన్లు, ఫ్లేవనాయిడ్లు వంటి ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. దగ్గు, కఫం, క్షయ, ఆస్తమా, ఎలర్జీలను నివారణ కోసం తానికామ మంచి మందుగా వాడబడుతోంది. డయేరియా, డీసెంట్రీ, చిన్న పేగుల వాపు తదితర వ్యాధులు తగ్గటానికి, ఉదర వ్యాధులను శాంత పరిచేందుకు, కేశ సంపదని పెంపొందించేందుకు, జుట్టు నల్ల బడేందుకు, కంటి చూపుకు సంబంధించిన వ్యాధుల నివారణకు ఇది అద్భుత ఔషధంగా పనిచేస్తుంది. త్రిఫలను గోరు వెచ్చని పాలతో కలిపి తీసుకోవడం వల్ల సూపర్ బెనిఫిట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో త్రిఫలను గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవచ్చు. మీకు ఏవైనా వైద్య పరిస్థితులు ఉంటే, ముందుగా మీ వైద్యుడిని సంప్రదించండి. ఆ తర్వాతే మీరు దానిని తీసుకోవాలి. త్రిఫల శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని కణాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నివారణలో త్రిఫల ప్రభావవంతంగా పనిచేస్తుంది. త్రిఫల తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో త్రిఫల నీటిని తాగడం వల్ల జీర్ణాశయం శుభ్రపడుతుంది.ప్రేగులలో పేరుకున్న విషాలు, వ్యర్థాలు బయటకు వెళతాయి. మలబద్దకం సమస్య కూడా నివారిస్తుంది. తద్వారా పైల్స్ వంటి సమస్యల బాధ ఉండదు. త్రిఫలలో శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇది మంటను తగ్గిస్తుంది. మధుమేహానికి కూడా ప్రయోజనకరం. త్రిఫల అకాల వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచుతుంది.




## ‘చికిరి చికిరి’ సంచలనం

# 24 గంటల్లోనే ఇండియన్ రికార్డ్స్ బ్రేక్..!


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ %-% బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం ‘పెద్ది’ ఇప్పటికే మొదటి లుక్, గ్లింప్స్‌తోనే అంచనాలు మించేశాయి. తాజాగా రిలీజ్ అయిన ‘చికిరి చికిరి’ లిరికల్ సాంగ్ మాత్రం అక్షరాలా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం విడుదలైన ఈ సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక వ్యూస్ అందుకున్న పాటగా కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించడం మరో విశేషం. ఈ మాస్ బీట్‌కి సంగీతాన్ని అందించింది ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్. ఆయన స్వరాలతో పాటకు కొత్త లెవెల్ ఎనర్జీ వచ్చింది. మోహిత్ చౌహాన్ గాత్రం, బుచ్చిబాబు సాహిత్యం, రెహమాన్ సంగీతం కలసి ప్రేక్షకులను ఊపేస్తున్నాయి. ‘చికిరి చికిరి’లో రామ్ చరణ్ ఎనర్జీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆయన వేసిన మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ సోయగాలు, స్టైలిష్ లుక్స్‌తో ఈ పాటకు మరింత అందాన్ని చేర్చాయి. మెగా అభిమానులకే కాకుండా, మ్యూజిక్ లవర్స్‌కి కూడా ఇది ఓ విజువల్ ఫీస్ట్‌గా మారింది. ఈ సాంగ్ విజయంతో ‘పెద్ది’పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను మార్చేశాయంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. మార్చి 27, 2026న ఈ భారీ పాన్ ఇండియా మూవీ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి పాటను ‘మోహిత్ చౌహన్’ పాడారు. నవంబర్ 7న విడుదలైన ఈ పాటకు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. పక్కా రూరల్ బీట్ తో రహమాన్ అందించిన మ్యూజిక్ కి ఆడియన్స్ తెగ ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట వైబ్స్ వినిపిస్తున్నాయి. ఆలాగే, పాటలో రామ్ చరణ్ వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్స్, జాన్వీ అందాలు అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. దీంతో, ఈ పాటను రిపీట్ మోడ్లో వినేస్తున్నారు ఆడియన్స్. అయితే, ఈ నేపథ్యంలోనే సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది చికిరి సాంగ్. పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటిపాటకే ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం పట్ల పెద్ది మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మెగా ఫ్యాన్స్ కూడా హ్యాపీ ఫీలవుతున్నారు.




# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..

సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండ తో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్‌చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక. ‘నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను’ అని రష్మిక చెప్పుకొచ్చింది. డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక- విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేట్ చిత్రాల్లో జంటగా నటించారు.

# అతిపెద్ద ప్లాట్‌ఫాం.. ఎస్ఎస్ఎంబీ 29 ఈవెంట్ కోసం జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!



గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# ‘సైకో సిద్ధార్థ’గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ‘సైకో సిద్ధార్థ’.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో ‘కె- ర్యాంప్’.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘కె- ర్యాంప్’ ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. ‘బుర్రపాడు ఎంటర్‌టైనర్’ అంటూ ‘కె- ర్యాంప్’ పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని ‘ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా’ అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి ‘క’ సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి ‘కె - ర్యాంప్’తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకీ వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సికి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్టెస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,